


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 24 | సంచిక : 80 | ది.24-5-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# అభివృద్ధి పథంలో తెలంగాణ

## -సుసంపన్న భవిష్యత్తుకు సీఎం రేవంత్ హామీలు




**జహీరాబాద్,మే 23 (వార్తాప్రభ) :** జహీరాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాతో ఇందిరమ్మకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ,జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నిమ్జ్ భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారం నుంచి రాష్ట్ర సమగ్రాభివృద్ధి వరకు పలు కీలక అంశాలపై ఆయన ప్రసంగించారు. మెదక్ పేరు వినగానే ఇందిరమ్మ గుర్తుకు వస్తారని, చివరి శ్వాస వరకు మెదక్ ఎంపీగా కొనసాగిన గొప్ప నాయకురాలు ఆమె అని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన నిమ్జ్ అభివృద్ధిని తమ ప్రభుత్వం వేగవంతం చేసిందని తెలిపారు. నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారాన్ని పెంచామని, భూసేకరణను వేగవంతం చేశామని వెల్లడించారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు మొదలుపెట్టడం సంతోషంగా ఉందని ఆయన ప్రకటించారు.నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ఈ వేదికగా ప్రకటించారు. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి, ఇళ్ల పట్టాలు ఇచ్చే బాధ్యతను జగ్గారెడ్డికి అప్పగిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం, నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా నిధులు ఇస్తామని, సురేష్ షెట్కర్, సంజీవరెడ్డిలు నారాయణఖేడ్‌కు రెండు కళ్లలాంటివారని ప్రశంసించారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశామని, రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచి, భూమిలేని పేదలకూ భరోసా అందిస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని గుర్తుచేశారు.మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులను అందించి వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పి యువతను మోసం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసిందని వెల్లడించారు.

**రాష్ట్ర అభివృద్ధికి సహకారం, సభా చర్చకు ఆహ్వానం..** రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుంటామని, రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని, అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని పునరుద్ఘాటించారు. ప్రతిపక్ష నాయకులను శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాము ఏదైనా తప్పులు చేస్తే సూచనలు ఇవ్వాలని, సరిదిద్దుకుంటామని తెలిపారు. అధికారంలో ఉంటేనే అసెంబ్లీకి వస్తామని అనుకుంటే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులుగా నిత్యం ప్రజలకు అండగా ఉండాలని, తాను ముఖ్యమంత్రి అయ్యాక ఏనాడు అహంభావం ప్రదర్శించలేదని, అందరినీ కలుస్తున్నానని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం ఇచ్చే వరకు నిద్రపోయేది లేదని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏపీకి సహకారం కోసం మంత్రులతో సి.ఎం.భేటీ

- ఢిల్లీలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- కేంద్రమంత్రులతో వరుస భేటీలు







**న్యూఢిల్లీ, మే 23 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా నేడు పలువురు మంత్రులతో వరుసగా సమావేశం అవుతున్నారు. కేంద్ర పునరుత్పాదక ఇంధనశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏపీకి సహకారం కోరారు. సమావేశం అనంతరం చర్చలు ఫలవంతంగా సాగాయని చంద్రబాబు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం కేటాయింపు కోసం కేంద్ర ఇంధన మంత్రి ప్రహ్లాద్ జోషితో ఫలవంతమైన సమావేశం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఎస్సీ/ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్, బీసీ వినియోగదారులకు సబ్సిడీ యాక్సెస్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10,000 రూఫ్‌టాప్ యూనిట్లను సాధించడం తమ లక్ష్యంగా స్పష్టం చేశారు. కేంద్రం మద్దతుతో, ఇంధన ఖర్చులను తగ్గిస్తామన్నారు. ప్రజలను శక్తివంతం చేస్తూ భారతదేశ క్లీన్ ఎనర్జీ పరివర్తనకు నాయకత్వం వహిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. అనంతరం రక్షణమంత్రి రాజ్‌నాథ్‌ను కలిశారు. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరోస్పేస్ ప్రాజెక్టులపై సీఎం చర్చించారు. బీఈఎల్ డిఫెన్స్ కాంప్లెక్స్, హెచ్ఏఎల్-ఏఎంసీఏపైనా చర్చించినట్లు తెలుస్తోంది. తరువాత కేంద్రమంత్రి సి.ఆర్. పాటిల్‌ను సీఎం చంద్రబాబు కలిసి, రాష్ట్రానికి సాయాన్ని కోరారు.

# అలసత్వాన్ని సహించమన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

- కోవిడ్ పై ఆందోళన అనవసరం- జాగ్రత్త అవసరమన్న మంత్రి
- వ్యాధులను అరికట్టేందుకు సమాయత్తంపై మంత్రి సుదీర్ఘ సమీక్ష



**విజయవాడ, మే 23 (వార్తాప్రభ) :** కొద్ది రోజుల్లో రాష్ట్రంలో ప్రారంభంకానున్న వర్షాకాలంలో సంక్రమించే వ్యాధుల నివారణ కోసం సంబంధిత అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా కృషి చేయాలని ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారుల్ని ఆదేశించారు. అపరిశుభ్రత, కలుషిత నీరు మరియు దోమ కాటు ద్వారా కలిగే సీజనల్ వ్యాధుల వలన ప్రజల జీవన నాణ్యత, ఉత్పాదకతలు దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ రానున్న వర్షాకాలంలో ఆయా వ్యాధులను అదుపు చేయడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలపు వ్యాధులు,- కొన్ని చోట్ల వెల్లడవుతున్న కొవిడ్ సంక్రమణలకు సంబంధించి మంత్రి శుక్రవారం సాయంత్రం మంగళగిరి లోని ఎపిఐసిసి భవనంలో సంబంధిత ఉన్నతాధికారులతో రెండున్నర గంటలు సమీక్ష చేశారు.

**ఆధునిక టెక్నాలజీతో దోమలపై యుద్ధం..** డ్రోన్లు, మస్కటీర్ వంటి యాప్ లను వినియోగించుకుని రానున్న వర్షాకాలం, తదనంతరం దోమల వ్యాప్తిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఈ దిశలో సత్ఫలితాలతో వ్యాధుల్ని అరికట్టవచ్చని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలతో పాటు దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా దోమల నిరోధక రసాయనాలను చిమ్మటంతో మంచి ఫలితాలుంటాయని అన్నారు. అదే విధంగా దోమల సాంద్రతను గుర్తించడానికి ఉపయోగపడే మస్కటీర్ యాప్ ను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

**సమిష్టి పోరాటం అవసరం..** అపరి శుభ్రత, నీటి కాలుష్యం, నీటి నిల్వ, డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం, బహిరంగ మల విసర్జన వలన సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి ఆయా శాఖల స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని మంచి ఫలితాల్ని సాధించేందుకు స్థానిక జిల్లా, క్షేత్ర స్థాయి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. గత సంవత్సరాల డేటా ఆధారంగా ఈ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల(హాట్ స్పాట్స్) వివరాల్ని ఆయా శాఖల అధికారులకు తెలిపి తగు నివారణ చర్యలు చేపట్టేలా చూడాలని మంత్రి ఆదేశించారు. అవసరాల మేరకు బ్లీచింగ్ పౌడరు మరియు క్లోరిన్ ట్యాబ్లెట్లు అందుబాటులో ఉండేలా ఆయా శాఖలను అప్రమత్తం చేయాలని అన్నారు.

**కరోనాపై ఆందోళన వద్దు-జాగ్రత్త చాలు..** రాష్ట్రంలో గురువారం నాడు విశాఖపట్నంలో ఒక కరోనా కేసు నిర్ధారణ జరిగిన నేపథ్యంలో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

- 2లో

# కోకో రైతులను ఆదుకుంటాం..

- కిలో కు రూ.500 ధరకు కోకో గింజలు కొనుగోలు..
- పది నెలల్లోనే రూ. 140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశాం..
- పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి..



**ఏలూరు,మే,మే 23 (వార్తాప్రభ) :** రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రికె. అచ్చెన్నాయుడు తో కలిసి పాత్రికేయుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మాటలైతే గత ప్రభుత్వంలో విపరీతంగా చెప్పారు. రూ.3 వేల కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధి పెట్టామన్నారు. ఎంత ఖర్చు చేశారో చూస్తే సున్నా, ఒక్క పైసా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అందుకు సంబంధించి ఐదేళ్ళ రికార్డు మా దగ్గర ఉందని మంత్రి చెప్పారు. గత ఐదేళ్ళ రైతుకు ఎన్ని ఇబ్బందులు వచ్చిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు కదా, కనీసం రైతులు, రైతు సంఘాలను ప్రభుత్వం కలవలేదన్నారు. రైతుల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ.140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో నాలుగైదు పంటలకు ధరల్లో ఇబ్బంది వచ్చిందని, అయినా ప్రభుత్వం మాకు సంబంధ లేదని ఊరుకోలేదన్నారు. ఆరు మాసాల నుంచి ముఖ్య మంత్రి ప్రభుత్వం దానిపైనే దృష్టిపెట్టారన్నారు. మిర్చి పంటకి ఇబ్బందులు వస్తే మిర్చి పండించిన రైతుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో మాట్లాడి పరిష్కరించామన్నారు. మళ్లీ ఈ మధ్య కాలంలో ఏలూరు జిల్లాలో కోకో రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా ప్రకాశం జిల్లాలో (నల్లబర్లీ) పొగాకు రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా మామిడి పండించిన రైతులకు ఇబ్బందులు వచ్చాయని, వీటిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మీరు ఎప్పటికప్పుడు ఈ రాష్ట్రంలో ఏ పంటలు పండుతున్నాయి, ధరలు ఏ విధంగా ఉన్నాయి మీరు దగ్గరగా చూచి రైతుకు ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడమని ఆదేశించామన్నారు. గత రెండు మాసాల నుంచి జిల్లాలో కోకో మీదచాలా ఇబ్బందులు వచ్చాయన్నారు. మేము ఎప్పుడూ తప్పించుకోలేదన్నారు. రెండు మూడు సార్లు మీటింగు పెట్టామన్నారు. మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు, కమీషనర్ పెట్టారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని, రైతులు ఆంధోళన చెందుతున్నారని ఈ దృష్ట్యా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతుల దగ్గరకే వచ్చి సమావేశం నిర్వహించి సుమారు 3 గంటలు వారితో చర్చించామన్నారు. ఈ సంవత్సరానికి కోకో కొనుగోలుపై ఒక నిర్ణయం తీసుకున్నామని

- 8లో

# ఉద్యోగుల బదిలీలు, మినహాయింపులు..

- నూతన మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
- సేకరించాల్సిన ధ్రువపత్రాలకు సంబంధించి మార్గదర్శకాలు జారీ

**అమరావతి, మే 23 (వార్తాప్రభ) :** ఉద్యోగుల బదిలీల మినహాయింపు అంశంలో ప్రభుత్వం నిబంధనలు తీసుకొచ్చింది. సేకరించాల్సిన ధ్రువ పత్రాలకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేసింది. ఉద్యోగ సంఘాల నేతలు మినహాయింపులు కోరితే తగిన ధ్రువపత్రాలు ఇవ్వాలని సూచనలు చేసింది. కలెక్టర్, ఉద్యోగ సంఘాల నేతలు ధ్రువీకరణ చేయాలని స్పష్టం చేసింది. బదిలీల మనహాయింపుతో గతంలో కొందరు ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం పేర్కొంది. తప్పుడు ధ్రువపత్రాలు ఇచ్చిన వారిపై ఇప్పటికే విచారణ కొనసాగుతోందని గుర్తుచేసింది. బదిలీ మినహాయింపు కోరేవారు సరైన ధ్రువపత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. ఈమేరకు సాధారణ పరిపాలన శాఖ సర్వీసెస్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ సర్క్యులర్ జారీ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. మార్చి 15 నుంచి జూన్ 2 వరకు నిషేధాన్ని సడలిస్తున్నట్లు ప్రకటించింది. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారికి మార్పు తప్పనిసరని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. జూన్ 2వ తేదీవరకు బదిలీలపై నిషేధాన్ని సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం, జూన్ 3 నుంచి బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని తెలిపింది. ఈ నెలాఖరు నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీ అవుతారు. ఐదేళ్లు పూర్తికాని ఉద్యోగులు కూడా అభ్యర్థనపై బదిలీకి అర్హులే. అలాగే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే వారికి బదిలీ ఉండదు. వారిని విజ్ఞప్తిపై లేదా పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది.

**బదిలీల్లో వారికి ప్రాధాన్యం :** బదిలీ కోసం ఒక స్టేషన్‌లో అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్ని పరిగణిస్తారని ఉత్తర్వుల్లో తెలిపింది. అంటే ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం, గ్రామంగా పరిగణిస్తారు కానీ కార్యాలయం, సంస్థను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేసింది. బదిలీల్లో దృష్టి సమస్యలున్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. మానసిక వైకల్యంగల పిల్లలున్న ఉద్యోగులు సంబంధిత వైద్య సదుపాయాలున్న స్టేషన్‌కు బదిలీ అడిగితే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకుపైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి

- 2లో

# యోగాంధ్రలో జిల్లాను నెం.1గా నిలుపుదాం

- జిల్లాలో 10-15 లక్షల మందికి యోగా నేర్పే లక్ష్యంతో కార్యక్రమాలు
- దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకుంటాం
- గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో రోజూ ప్రత్యేక కార్యక్రమాలు
- 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో థీమ్ ఆధారిత యోగాభ్యసన
- వ్యక్తిగత, గ్రూపు విభాగాల్లో యోగాపై పోటీల నిర్వహణ
- పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు
- మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ,మే 23 (వార్తాప్రభ) :** వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ స్వర్ణాంధ్ర సాకారానికి పునాది పడేలా యోగాంధ్ర మాసోత్సవాలను ఈ నెల 21న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. మీడియాతో పాటు ప్రతి వర్గం సమష్టి భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను యోగాంధ్రలో నెం.1గా నిలిపేందుకు కృషిచేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో వీటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకోనున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో ఏడు ట్రైనర్లు అందుబాటులో ఉంటారని.. ఒక్కో ట్రైనర్ ఒక సెషన్‌కు 50 మందితో యోగాభ్యసనం చేయించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర నిర్వహణలో జిల్లాను ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రతిఒక్కరం కృషిచేద్దామన్నారు. గౌరవ ప్రధాని చొరవతో యోగా విశ్వవ్యాప్తమైందని, ఐరాస తీర్మానంతో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయని.. ఈ ఏడాది విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు గౌరవ ప్రధాని హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు:** మన భారతీయ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను ప్రతిఒక్కరూ ఆచరించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా ప్రోత్సహించేందుకు జిల్లాలోనూ నెల రోజుల పాటు థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 24న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో కార్యక్రమం ప్రారంభమై మే 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, మే 26న పోలీస్-హోంగార్డ్స్, మే 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మే 28న ఆటో, లారీ డ్రైవర్లు, మే 29న క్రీడాకారులు, మే 30న కళాకారులు, మే 31న రైతులు, జూన్ 1న విద్యార్థులు, జూన్ 2న పారిశుధ్య కార్మికులు, జూన్ 3న కార్మికులు, జూన్ 4న మాజీ సైనికులు, జూన్ 5న విభిన్న ప్రతిభావంతులు, జూన్ 6న లాయర్లు, జూన్ 7న స్వయం సహాయక సంఘాల సభ్యులు, జూన్ 8న నర్సింగ్ సిబ్బంది, జూన్ 9న ఉపాధ్యాయులు, జూన్ 10న ఉపాధిహామీ శ్రామికులు, జూన్ 11న అంగన్వాడీ, హెల్త్ వర్కర్లు, జూన్ 12న వైద్యులు, జూన్ 13న మహిళా పారిశ్రామికవేత్తలు, జూన్ 14న ఆటో టెక్నీషియన్లు, జూన్ 15న మత్స్యకారులు, జూన్ 16న కాలేజీ విద్యార్థులు, జూన్ 17న సీనియర్ సిటిజన్స్, స్వాతంత్ర్య సమరయోధులు, జూన్ 18న దేవాలయ ఉద్యోగులు, జూన్ 19న ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు, జూన్ 20న సెలబ్రిటీలతో థీమ్ ఆధారిత 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డుతో పాటు గ్రామ, మండల, డివిజన్, మునిసిపల్, జిల్లాస్థాయిలో ప్రతిరోజూ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గాంధీ హిల్, భవానీ ద్వీపం, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, కొండపల్లి ఖిల్లా తదితర ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగాచరణను జీవితాంతం తమ జీవనశైలిలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు.

**ప్రత్యేక పోటీల నిర్వహణ:** యోగాంధ్ర మాసోత్సవాలను పురస్కరించుకొని గ్రామ/వార్డు స్థాయిలో యోగా ఫర్ ఆల్, మండల స్థాయిలో యునిటీ త్రో యోగా, జిల్లాస్థాయిలో యోగా అండ్ యూత్ ఇతివృత్తాలతో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, విజేతలకు అవార్డుల బహూకరణ ఉంటుందన్నారు. వ్యక్తిగత కేటగిరీలో ఆసనాల ప్రదర్శన (స్టాటిక్, డైనమిక్), సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్ అంశాల్లోనూ గ్రూప్ కేటగిరీలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు ఉంటాయన్నారు. ఆర్టిస్టిక్ యోగాలో యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే ఉంటాయన్నారు. అదేవిధంగా యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ రూపకల్పనతో పాటు యోగాపై వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు వివరించారు. యోగా షార్ట్ ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీ అంశాల్లోనూ పోటీలు నిర్వహించనున్నామని.. పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఆయుష్ వైద్యాధికారులు డా. వి.రాణి, డా. వై.రత్న ప్రియదర్శిని, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్, యోగా ట్రైనర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ విద్యార్థులకు అండగా నిలువండి..

**● అఖిల భారత యాదవ మహాసభ నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్. మహేంద్రనాథ్ యాదవ్**



**హైదరాబాద్, మే 23 (వార్తాప్రభ) :** అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ మెంబర్ సంధినేని మహేందర్ నాథ్ యాదవ్ తన అమెరికా పర్యటనలో భాగంగా అక్కడ ఉన్న యాదవులకు జాతి అభివృద్ధికి ఐక్యత ఎంత అవసరమో వివరించారు. ఇండియాలో ఉన్న యాదవ విద్యార్థినీ,విద్యార్థులకు ఇండియా అమెరికా లో ఉన్న సాఫ్ట్ వేరే కంపెనీలో ఉద్యోగాలు ఇతర ఇతర యాదవ విద్యార్థులకు మంచి చేకూరే విధంగా ఉపయోగపడాలని కోరారు. అమెరికాలో స్థిర నివాసం ఉన్న యాదవులను ఏకం చేసి త్వరలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందనీ వారు పేర్కొన్నారు.

# తిరువూరు పట్టణంలోని ఎట్ హోమ్ లాడ్జిలో డమ్మీ పిస్టల్ కలకలం..



**తిరువూరు,మే 23 (వార్తాప్రభ) :** తిరువూరుమండలంలోని చిట్టెల గ్రామానికి చెందిన కొల్లి అశోక్ దగ్గర దొరికిన క్రిస్టల్ స్థానికుల సమాచారం మేరకు ఎట్ హోమ్ లో సోదా నిర్వహించిన పోలీసులు.. డమ్మీ పిస్టల్ స్వాధీనం, కొల్లి అశోక్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు..గతంలో మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైతం చాకుతో కలకలం సృష్టించిన అశోక్.. ఇతను పై ఇప్పటికే తిరువూరు పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్నాయని పేర్కొన్న పోలీసులు.

# కళాకారులు డా.సూర్యారావుకు ఎన్టీఆర్ జాతీయరత్న పురస్కారం



**కాకినాడ/విశాఖపట్నం,మే 23 (వార్తాప్రభ) :** శ్రీ దాసరి నారాయణ రావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖరత్న కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కళా భూషణ్ డాక్టర్ పి.ఎ.భాస్కరరావు ఆధ్వర్యంలో నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా జాతీయరత్న పురస్కార ప్రదానం జరిగింది. జిల్లా పౌర గ్రంధాలయం విశాఖపట్నంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకినాడకు చెందిన కళాకారుడు డాక్టర్ తురగా సూర్యారావుకి ఎన్టీఆర్ జాతీయ రత్న అవార్డు ప్రధానం చేసి సత్కరించారు. అనివార్య కారణాల రీత్యా సూర్యారావు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా కాకినాడకు చెందిన పరమేశ్వరరావు పోస్టల్ శాఖ ద్వారా అవార్డు పంపారు. కాకినాడ సత్కళా వాహిని లో జరిగిన ఒక కార్యక్రమంలో జెఎన్టియుకే వీసీ సిఎస్ ఆర్ కే ప్రసాద్ పురస్కారం అందించారు. సత్కళావాహిని వ్యవస్థాపకులు డాక్టర్ ఇ వి.కృష్ణమాచార్యులు,కార్యదర్శి పున్నం సత్యానందం, సత్కళావాహిని కమిటీ కార్యవర్గ సభ్యులు గరికిపర్తి నమఃశివాయ,నాగమణి,భాస్కర రామం తదితరులు సూర్యారావును అభినందించారు.

# ఆలయ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో సామినేని ఉదయభాను



**పామర్రు,మే 23 (వార్తాప్రభ) :** పామర్రు నియోజకవర్గంలోని శ్రీ అయ్యప్ప భక్తుబృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్తానం ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ కొరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఆలయాల నిర్మాణం ఎంతో స్ఫూర్తి దాయకం అన్నారు. ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున స్వామి మాల దారులు కేరళ రాష్ట్రానికి వెళ్లి అయ్యప్ప స్వామి వద్ద ఇరుముళ్ళు కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పామర్రు జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణ జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, సెంట్రల్ ఆంధ్ర జోన్ కో కన్వీనర్ కొరియర్ శ్రీను, పామర్రు జనసేన నాయకులు మంటాడ విజయ్, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, గాదిరెడ్డి అమ్ములు, కొండవీటి ఈశ్వర్, రామాయణపు కోటి, కమ్మిలి రంగా, సమ్మెట సుధా నాయుడు, సమతం సత్తిబాబు, స్థానిక జనసేన నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తాడిశెట్టి సాంబశివరావు, సత్యనారాయణ, మధు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళలు, చేనేత వస్త్రాల ప్రోత్సాహమే ధ్యేయంగా లేపాక్షి- ఆప్కోల మధ్య భాగస్వామ్య ఒప్పందం

**● రాష్ట్ర సాంస్కృతిక సంపదను ప్రపంచానికి చాటటమే లక్ష్యం : ఆర్ పి సిసోడియా**





**విజయవాడ, మే 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంపదను ప్రపంచం ముందుకు తీసుకురావడం లక్ష్యంగా, లేపాక్షి (ఏపీ హ్యాండిక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్), ఆప్కో (ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్) ప్రతినిధులు విజయవాడలోని ఆప్కో కేంద్ర కార్యాలయంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. లేపాక్షి, ఆప్కో ముఖ్య అధికారుల సమక్షంలో శుక్రవారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా హాజరయ్యారు. ఈ ఒప్పందం ద్వారా లేపాక్షి ఆప్కో సంస్థలు పరస్పరం తమ అత్యుత్తమ హస్తకళలు, చేతివస్త్రాల ఉత్పత్తులను రెండు సంస్థల షోరూంలలో ప్రదర్శించి విక్రయించేందుకు అవకాశం లభిస్తుంది. ఈ భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ శిల్పకారులు, నేత కారులకు కొత్త మార్కెట్ అవకాశాలను అందించడంతో పాటు, వినియోగాదారులకు మరింత సంప్రదాయ సొబగుల అనుభవాన్ని అందించనుంది. ఈ సందర్భంగా ఆర్.పి. సిసోడియా మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం రాష్ట్ర శిల్పకారుల జీవితాలలో మార్పు తీసుకురాగల కీలకమైన అడుగని అభిప్రాయపడ్డారు. "లేపాక్షి, ఆప్కో భాగస్వామ్యం ఒక వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ కళాకారుల, నేత కార్మికుల కళలకు గౌరవం అందిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరచటానికి ఒక సుస్థిరమైన వేదికను సృష్టించడం అవుతుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్ చేనేత ఉత్పత్తులు, కళాకృతులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును పొందే అవకాశాలు మెరుగవుతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు మార్గ నిర్దేశకత్వంలో రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని నిలబెట్టే ప్రయత్నంలో జరుగుతున్న కృషికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని సిసోడియా అన్నారు. ఆప్కో లేపాక్షి సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలు పరస్పరం కలిసి పని చేస్తూ రాష్ట్ర చేనేత కార్మికుల జీవితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. వారి కళలను విపణిలోకి తీసుకెళ్ళడంలో ముందడుగుకు ఉపకరిస్తుందన్నారు. సంయుక్త శ్రేయస్సును కాంక్షిస్తూ చేసుకున్న ఈ భాగస్వామ్య ఒప్పందం వాణిజ్య పరంగా ఒక కొత్త మైలురాయి అవుతుందన్నారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఉత్పత్తుల పరస్పర పంపిణీ, షోరూంలలో ప్రదేశాల కేటాయింపు, వ్యూహాత్మక ఖర్చు తగ్గింపుపై స్పష్టమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆప్కో జనరల్ మేనేజర్లు నాగేశ్వరరావు, రాజారావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పార్వతి, అసిస్టెంట్ డైరెక్టర్ బెనహర్, లేపాక్షి మార్కెటింగ్ మేనేజర్ శ్రీధరాచార్యులు, డెవలప్మెంట్ మేనేజర్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**నెల్లూరు,మే 23 (వార్తాప్రభ) :** ఈ సంవత్సరం పదవ తరగతిలో 470 మార్కులు పైగా సాధించిన యాదవ విద్యార్థిని, విద్యార్థులకు గొలగమూడి రోడ్డు, కొండాయపాలెం, నెల్లూరు నందుగల యాదవ భవన్ నందు 1/6 /2025వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి నెల్లూరు జిల్లా యాదవ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందించబడును. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న యాదవ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినది గా మయూరి శ్యామ్ ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు కొలుసు పార్థ సారథి యాదవ్ , రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ గారు , శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్ , మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్ , రాష్ట్ర పొల్యూషన్ బోర్డు చైర్మన్ పి కృష్ణయ్య యాదవ్ ,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మెన్ గొర్ల నరసింహ యాదవ్ , రాష్ట్ర ఏపీ టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ , నెల్లూరు జిల్లా డి సి ఎం ఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు యాదవ్ , నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ , జనసేన సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ ,ఆల్ఫా యాచరీస్ అధినేత దూడల సుధాకర్ యాదవ్ మరియు యాదవ ప్రముఖులు పాల్గొంటారు. అర్హత కలిగిన యాదవ విద్యార్థిని విద్యార్థులు కింది ఫోన్ నెంబర్ కు తమ మార్కుల లిస్టు కాపీని వాట్సాప్ లో పంపించి పేరు నమోదు చేసుకోవలసినదిగా వై.ఈ.పి.ఏ. గౌరవ సలహాదారులు మయూరి శ్యామ్ యాదవ్ , గంగుల మధుసూదన్ యాదవ్ , రాయి రమణయ్య యాదవ్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9948606664.

# పోరాటాల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ

**● తిరువూరులో సిపిఐ రెండవ మహాసభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**



**తిరువూరు,మే 23 (వార్తాప్రభ) :** 100 ఏళ్ల పోరాట చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది.. రాజస్థాన్లో నిన్న ప్రధాని నరేంద్ర మోదీ గంభీరమైన ఉపన్యాసం ఇచ్చారు. నెలరోజుల క్రిందట పహల్గామ్ లో 26మంది అమాయక టూరిస్ట్ లను ఉగ్రవాదులు హతమార్చారు. ఇప్పటివరకు ఆ ఉగ్రవాదులను పట్టుకోగలిగారా.? ఆపరేషన్ సింధూర్ పేరిట దేశం మొత్తం యుద్ధం వాతావరణం అంటూ ప్రకటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియా-పాకిస్తాన్ యుద్ధం ఆపానంటూ ప్రకటించారు. డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలను మోదీ ఎందుకు ఖండించలేదన్నారు. అమెరికా అధ్యక్షుడి ఆదేశాల మేరకే ఇండియా-పాకిస్తాన్ లు యుద్ధం ఆపారు. 140కోట్ల మంది జనాభా కలిగిన భారతదేశం సిగ్గుపడాలన్నారు. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ స్పష్టంగా చెప్పారు. అమెరికా అధ్యక్షుడు నిక్సన్ బెదిరిస్తే ఒకటే చెప్పారు. అమెరికా మిత్రదేశమే తప్ప వారి చెప్తే మేము భయపడాల్సిన పని లేదన్నారు. మన్మోహన్ సింగ్ సైతం మా నిర్ణయాలు తీసుకుని స్వేచ్ఛ, సమర్థత మాకుందని చెప్పారు. నక్సలైట్లు చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్తున్నప్పటికీ పారా మిలటరీ దళాలతో ఆదివాసీలను చంపుతున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గతంలో ఎన్నో ఎన్కౌంటర్లు జరిగాయి. ముఖ్యమంత్రులైన వైఎస్సార్, చంద్రబాబు గాని ఎన్కౌంటర్స్ చేశామని ఏనాడు బహిరంగంగా చెప్పలేదు. ఆపరేషన్ ఖగార్ పేరిట భారత పౌరులను అంతమొందిస్తూ సగర్వంగా ప్రధాని మోదీ చెప్పుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ,జనసేన పార్టీలు ఒకే పనిమీద ఉన్నాయి. వైసిపిలో ఉన్నవారిని కండువాలు కప్పి మావాళ్లే అంటున్నారంటే ఏమాత్రం నైతికత ఉందని ప్రశ్నించారు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తు, డబ్బులివ్వడం చూస్తుంటే జుగుప్సాకరంగా ఉందన్నారు.

# మీ పోస్టులు అర్థం కాలేదనుకున్నారా?.. సజ్జల భార్గవరెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ,మే 23 (వార్తాప్రభ) :** వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డికి సుప్రీంకోర్టు లో చుక్కెదురైంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులకు సంబంధించిన కేసుల్లో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్ట్ నుంచి 2 వారాల పాటు మధ్యంతర ఉపశమనం కల్పించింది. ఆలోపు ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సజ్జల భార్గవరెడ్డిపై జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులపైనా తీవ్ర అభ్యంతరం తెలిపింది. "సోషల్ మీడియాలో మీరు పెట్టిన పోస్టులు మాకు అర్థం కాలేదనుకున్నారా? ఏ ఆలోచనతో పోస్టులు పెట్టారో ఆ మాత్రం తెలుసుకోలేమా? ఆ పోస్టులు భరించరాని స్థాయికి వెళ్లాయి. తప్పు ఎవరు చేసినా తప్పే. ఇలాంటి వాటిని వ్యవస్థ క్షమించదు.. తప్పక శిక్షిస్తుంది. సోషల్ మీడియా దుర్వినియోగం కేసుల్లో త్వరగా బెయిల్ వస్తుందనుకోవద్దు. అలా బెయిల్ వస్తే ప్రతి ఒక్కరూ ఇష్టారీతిన వ్యవహరిస్తారు" అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

# పోలూరి వారి ఇంట పెళ్లి సందడి



**గుంటూరు,మే 23 (వార్తాప్రభ) :** ఎల్ ఐ సి డీ ఓ (రిటైర్డ్), సీనియర్ జర్నలిస్ట్ శ్రీ గోపాలుని మధుసూదన రావు (మధు) శ్రీమతి సూర్య కుమారి దంపతుల మేనల్లుడు ....సీనియర్ జర్నలిస్ట్ లేటు శ్రీ పోలూరి సత్యనారాయణ (వార్త, భూమి సత్యం) శ్రీమతి జయలక్ష్మి దంపతుల ఏకైక పుత్రుడు చి. సాయి పరమహంస .....ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ గ్రామ వాస్తవ్యులు తంత్రవాహి వెంకట రవి వరప్రసాదరావు - శ్రీమతి వెంకట సునీలమ్మ దంపతుల ఏకైక పుత్రిక చి.ల. సౌ. కృష్ణ ప్రియ ల వివాహం శుక్రవారం వినుకొండ ఐరిష్ గ్రాండ్ రెసిడెన్సీ లో వైభవోపేతంగా జరిగింది. జర్నలిస్ట్ సోదరులు, వివిధ రంగాల ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# నూతన దంపతుల ఆశా జ్యోతి.. పెనుగంచిప్రోలు"తిరుపతమ్మ"...



**పెనుగంచిప్రోలు, మే 23 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వెంచేసివున్న శ్రీ తిరుపతమ్మ తల్లిని పెళ్లి అయినా వెంటనే దర్శించుకుంటే సర్వం శుభమే జరుగుతుందని స్థానికుల ప్రగాఢ విశ్వాసం. స్థల పూరాణం ప్రకారం తిరుపతమ్మ అమ్మ వారు యోగాగ్ని లో ప్రవేశించాక చితి మంటల నుంచి ప్రతిమలతో పాటు పసుపు కుంకుమ లు వచ్చాయని భక్తప్రజలు చెబుతున్నారు.అప్పటినుండి అమ్మ వారు కొలిచిన వారికి నిత్య సుమంగళి భాగ్యం ప్రసాదిస్తున్నారని, అందుకే కొత్త జంటలు తప్పకుండా తిరుపతమ్మ ను దర్శించు కుంటున్నారని, అందుకే నూతన దంపతుల ఆశా జ్యోతి పెనుగంచిప్రోలు" తిరుపతమ్మ "అనీ భక్త ప్రజలు చెప్పుకుంటూ న్నారు.

# నాలా భూములు పరిశీలనలో ఆర్డిఓ మాధురి



**విస్సన్నపేట,మే 23 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో నాలా కన్వర్టెడ్ భూములను ఆర్డీవో మాధురి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కుబడి చెల్లించుకున్న కాంట్రాక్టర్లు మూగజీవుల ఉసురు కొట్టుకుంటున్నా అధికారులు...



**తిరువూరు,మే 23 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం లోని వావిలాల పంచాయతీ రాజుగూడెం గ్రామంలో వేసవి కాలం దృష్ట్యా మూగ జీవాల దాహర్తి కోసం పశువులు నీటి తొట్టె నిర్మాణం ఉపాధి హామీ పథకం కింద పశువులు నీటి తొట్టె నిర్మాణం ఉపాధి హామీ కూలీలతో పూర్తి చేసి దాదాపు నెల రోజుల పైనే అవుతుంది మూగ జీవాల దాహర్తి కోసం ఏర్పాటు చేసిన ఆ నీటి తోట్టెలలో నీరు లేవని అధికారులకు మరియు మీడియా వారికి తెలియజేయగా వారు ప్రింట్ మీడియా ద్వారా పేపర్ కు ఇవ్వడంతో మొక్కుబడిగా ఊరిలో ఒక ఫంక్షన్ లో మిగిలిన నీటిని తీసుకు వచ్చి దానిలో నీరు పోశారు నీరు త్రాగడానికి తొట్టెల వద్దకు వచ్చిన ముగ జీవులు తొట్టెలో నీరు అందకపోవడంతో వెను తిరిగి వెళ్లిపోతున్నాయి వీటి నిర్మాణం అధికార పార్టీ నాయకులు కాంట్రాక్టులు కావడంతో వారి కనుసన్నలలో బిల్లులు మాత్రం మంజూరు చేయించుంచుకున్నారు సంభందిత అధికారులు కనీసం క్యాటిల్ షెడ్ వద్ద కు వచ్చి పర్యవేక్షణ చేసిన దాఖలాలు లేవు దీనిపై ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు...

# మామిడి మొక్కలు నాటిన ఆలయ ఈఓ, చైర్మన్



**పెనుగంచిప్రోలు, మే 23 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లోని శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి పాపమాంబ వనం (మునేటి అవతల )నందు శుక్రవారం మామిడి మొక్కలు నాటుట జరిగినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణదికారి బీ హెచ్ వి ఎస్ కిషోర్ కుమార్ మరియు ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాస రావు, మరియు ధర్మకర్తల మండల సభ్యులు పాల్గొన్నారు

# అలసత్వాన్ని సహించమన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

(మొదటిపేజీ తరువాయి)

ఈ విషయానికి సంబంధించిన పలు అంశాలపై శాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. మొదటి కరోనా కేసుకు గురైన వ్యక్తి కుటుంబంలోనే మరో వ్యక్తితో పాటు, చికిత్సనందించిన ప్రభుత్వ వైద్యునికి కరోనా సోకినట్లు మంత్రి వెల్లడించారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో కరోనా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.....అయితే ఈ విషయంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం మంచిదని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి సలహాలు,సూచనలు చేయలేదని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వంతు బాధ్యతలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులతో చర్చించారు. వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సియస్ ఎం. టి. కృష్ణబాబు, కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డి. వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ. సిరి డిఎంఇ డాక్టర్ నరసింహం, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు సమీక్షా సమావేశం లో పాల్గొన్నారు

# ఉద్యోగుల బదిలీలు, మినహాయింపులు..

**● నూతన మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం**

(మొదటిపేజీ తరువాయి)

ప్రాధాన్యం ఉంటుంది. ఉద్యోగి, భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే ఆ వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యముంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది.



గన్నవరం, దావాజీగూడెం రోడ్,పామర్తి నగర్ సెంటర్లో "తాగుబోతు తందనాలు" రోడ్డుమీద పడకేసిన వైనం, ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు, భయభ్రాంతులకు లోనవుతున్న ప్రజలు -గన్నవరం, మే 23 (వార్తాప్రభ) :

# పేదల ఆరోగ్య పెన్నిధి.. సీఎం సహాయనిధి






**జగద్గిరిగుట్ట మే 23 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ కూన మహాలక్ష్మీ నగర్ ప్రాంతానికి చెందిన జోడు సురేఖ (41), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీ సాయి నగర్ చెందిన ఎం. శాంత (47) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు జోడు సురేఖ, ఎం.శాంతలకు 2.70 లక్షల రూపాయలను మంజూరు చేయించగా శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్లు జగన్, రవి కిరణ్ లు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదప్రజల సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దాం

- మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలను తక్షణమే పూర్తి చేసుకుందాము
- నియోజవర్గ కార్పొరేటర్లు, అధికారులతో జోనల్ కమిషనర్ సమావేశం




**శేరిలింగంపల్లి,మే 23 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన కార్పొరేటర్ల సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే,కార్పొరేటర్లు మంజుల రెడ్డి,చందానగర్,వి సింధు ఆదర్శ రెడ్డి,భారతి నగర్ డివిజన్,మేట్టు కుమార్ యాదవ్ పటాన్ చెరువు డివిజన్,వి గంగాధర్ రెడ్డి గచ్చిబౌలి డివిజన్,బి రాజ్ కుమార్ యూసఫ్ కూడా డివిజన్,దేదీప్య వెంగళరావు నగర్ జగదీశ్వర్ గౌడ్,మాదాపూర్ డివిజన్,పుష్ప నగేష్ యాదవ్ రామచంద్రపురం డివిజన్ జిహెచ్ఎంసి,అలాగే అన్ని సర్కిల్ల ఉప కమిషనర్లు మరియు సూపర్ టెండింగ్ ఇంజనీర్,గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది.పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని,నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని,పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని,వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని,నాలల విస్తరణ పనులు వేగవంతం చేయాలని తెలియచేశారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోరడే ఐఏఎస్ తెలియచేసారు.

### కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి, మే 23(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి బంజారాహిల్స్ లోని వారి వాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కాసుల వేటకై బ్లాక్ మెయిలింగ్ రిపోర్టింగ్!!

- జత కూడిన మూడు పెన్నులు, నాలుగు కెమెరాలు
- కాంట్రాక్టర్లు, జీరో దందా నిర్వాహకులు ప్రధాన లక్ష్యం
- చేతి ఖర్చులు ఇంటి నిర్వహణకై ప్రభుత్వ ఆఫీసులు
- నీతి తప్పి గతి తప్పుతున్న కమర్షియల్ మీడియా

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 23 (వార్తాప్రభ ప్రతినిధి)**కాసుల వేటకై బ్లాక్ మెయిలింగ్ రిపోర్టింగ్ రోజురోజుకీ పేట్రేగిపోతున్నది. జత కూడిన మూడు పెన్నులు, నాలుగు కెమెరాలు ప్రధాన కూడళ్ళ వద్ద కలిసి నేడు టాస్క్ ఏమిటి? ఏ ప్రాంతానికి వెళ్లాలి? అని డిసైడ్ చేసుకొని మరి తదనంతరం ప్రొసీడ్ ఇలా అవ్వాలో స్కెచ్ వేసుకొని బయలుదేరుతున్నారు. కాంట్రాక్టర్లు, జీరో దందా నిర్వాహకులు ప్రధాన లక్ష్యంగా తమ తప్పు ఒప్పులను పాయింట్ అవుట్ చేస్తూ బెదిరింపులు చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇదంతా ఎలా జరుగుతున్నదో కాస్త ఓపిగ్గా చదవండి..... కలిసిన మూడు పెన్నులు నాలుగు కెమెరాలలో ఒక పెన్ను స్క్రిప్ట్ రాసి ప్రచురణ చేస్తుంది. ఒక కెమెరా ఫోటోలు వీడియోలు చిత్రీకరించి ప్రచురణ అయిన కాంట్రాక్టర్, అక్రమ దందా నిర్వాహకులకు మధ్యవర్తిత్వం వహిస్తామని, పెద్దగా చేసుకోవద్దని, కాంప్రమైజ్ అయితే మంచిదని, లక్షలు కోట్లల్లో వచ్చే బెనిఫిట్ లో వేల రూపాయలు పోగొట్టుకుంటే నష్టం ఏమిటని కౌన్సిలింగ్ చేస్తారు. మరికొందరు యాడ్ ఇవ్వండి ఎవరికి బాధ ఉండదని తెగేసి చెప్తారు. ఇంకేముంది వార్తలు పడ్డ శరీరానికి ఉపశమనంలాగా, తప్పదు అన్నట్లుగా సదరు కాంట్రాక్టర్లు దందా నిర్వాహకులు తగ్గిపోయి వారి బ్లాక్మెయిలింగ్ రిపోర్టింగ్ వలలో పడి డబ్బులు సమర్పించుకుంటున్నారు. చేతి ఖర్చులు, ఇంటి నిర్వహణకై ప్రభుత్వ ఆఫీసులపై కన్నేస్తున్నారు. నీతి తప్పి గతి తప్పుతున్న కమర్షియల్ మీడియా జర్నలిస్టులు విలువలు లేకుండా




పెద్దమనుషులలాగా చెలామణి అవడం ఈ ప్రాంతంలో నిత్యం కనిపిస్తున్న అత్యంత సిగ్గుమాలిన చర్యలు అని పలువురు ఆవేదన వ్యక్తం చేయడం కొస మెరుపు.

# చేయూతనిచ్చే మానవతా హృదయాలకు సెల్యూట్!!

- సమాజంలో బాధ్యతగా వ్యవహరించడం అభినందనీయం
- పేషంట్లకు నిత్యావసర సరుకులు పంపిణీ
- జిజిహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ రాజు

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 23 (వార్తాప్రభ ప్రతినిధి)**చేయూతనిచ్చే మానవతా హృదయాలకు గోదావరిఖని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ రాజు సెల్యూట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు ధాత (మృతులు గణేష్ కుమార్) కుటుంబ సభ్యుల సహకారంతో నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ...... సమాజంలో బాధ్యతగా వ్యవహరించడం అభినందనీయం అని అన్నారు. సమాజ సేవకులుగా ఆపన్న హస్తం అందించే కార్యక్రమాలు చేపడుతున్న జ్యోతి గాంధీ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి అని ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ సహాయం చేసే గుణం కలిగి అవసరంతో బాధపడుతున్న వారికి తోడుగా నిలవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# "సీఎం ప్రజావాణి"ని సందర్శించిన ట్రైనీ ఐ.ఏ.ఎస్. అధికారులు

- చిన్నారెడ్డి, దివ్యలతో భేటీ
- సీఎం ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజావాణి "
- చిన్నారెడ్డి



**హైదరాబాద్, మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శుక్రవారం జరిగిన " సీఎం ప్రజావాణి" ని శిక్షణ పొందుతున్న తెలంగాణ రాష్ట్ర క్యాడర్ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించింది.సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పలు అంశాలపై సీఎం ప్రజావాణికి వస్తున్న ప్రజలు అందజేసే వినతి పత్రాల దరఖాస్తులను హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారాన్ని ఇవ్వడం, డెస్క్ అధికారులు వాటిని స్వీకరించి ఆన్లైన్లో సంబంధిత శాఖలకు పంపించే విధానాన్ని, ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారితో జరుపుతున్న సమన్వయ తీరును శిక్షణ పొందుతున్న ఐ.ఏ.ఎస్. అధికారులు పరిశీలించారు. అత్యవసర వైద్య సేవలు అందించే విభాగాన్ని కూడా వారు పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఐఏఎస్ అధికారులు సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లతో భేటీ అయ్యారు. సీఎం ప్రజావాణి గురించి వారు అడిగి తెలుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చిన్నారెడ్డి వారికి తెలిపారు. సీఎం ప్రజావాణిలో సమస్యల పరిష్కారం ప్రస్తుతం 68 శాతం ఉందని, రానున్న రోజుల్లో 70 శాతానికి మించి అత్యుత్తమ ఫలితాలు ఉంటాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రజల నుంచి పిటిషన్స్ తీసుకుని సమస్యలు విని సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి, పిటిషన్స్ పై ఎండార్స్ మెంట్ చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చిన్నారెడ్డి వారికి వివరించారు.సీఎం ప్రజావాణి అమలు తీరు తమకు ఎంతో స్ఫూర్తిని కలిగించిందని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారంలో తమకు ఇక్కడి అనుభవాలు చాలా ఉపయోగపడతాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు ప్రణయ్ కుమార్, సాలోని చాబ్ర పేర్కొన్నారు.

# విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**దుండిగల్ మే 23 (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీశ్రీశ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్...

*ఏక్తాయాత్రను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు ..*
*మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు*

**కరీంనగర్, మే 23 (వార్తాప్రభ)** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి రోజున కరీంనగర్లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేష సంఖ్యలో హిందూ బంధువులు అందరూ తరలివచ్చారని, కరీంనగర్ లో హిందువుల బలమేంటనేది స్పష్టంగా కనిపించిందని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర కు వర్షాన్ని లెక్క చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారన్నారు .భారతదేశ సైనికులు ఎలాగైతే దేశాన్ని కాపాడుతారో... అదే విధంగా పెద్ద ఎత్తున హిందువులు వచ్చి ఏక్తా యాత్ర ను విజయవంతం చేశారని తెలిపారు .హిందూ ఏక్తా యాత్ర భవిష్యత్తులో హిందువుల బలాన్ని మరింత ముందుకు తీస్కెళ్లేలా కొండంత అండను చేకూర్చిందన్నారు.స్వచ్ఛందంగా ఏక్తా ర్యాలీకి తరలి వచ్చిన యువతి యువకులు, మహిళలు, పెద్దలకు, హిందూ బంధువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.కరీంనగర్ అంటేనే కాషాయం అనే విధంగా నగర వీధులన్నీ కాషాయ జెండాలతో రెపరెపలాడుతూ అందరికి ఆనందం కలిగించాయన్నారు.. చిన్నారులు సైతం ఏక్తా యాత్ర ర్యాలీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని... నడిరేయి జాము వరకు సంతోషంగా ర్యాలీలో పాల్గొన్నారనీ తెలిపారు.గత కొద్ది రోజులుగా మంత్రి బండి సంజయ్ గారి ఆదేశాల మేరకు హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయడానికి ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క సోదరుడికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.నిన్నటి ర్యాలీని చూసిన తర్వత కొంత మంది నిద్రలేని రాత్రిని గడిపారనీ, కరీంనగర్ లో కాషాయ దళాన్ని చూసిన తర్వాత కొంత మంది జీర్ణించుకోలేక, అసూయతో కుమిలిపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పీచ్ హిందు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు

# హైదరాబాద్

## సర్కార్ దవాఖాన సేవలపై కలెక్టర్ సమీక్ష!!

**గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశాలు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 23 (వార్తాప్రభ ప్రతినిధి)**సర్కార్ దవాఖాన సేవలపై శుక్రవారం రామగుండం సిమ్స్ కళాశాలలో కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల పరిశీలించిన కలెక్టర్ వైద్య ఆరోగ్య అధికారులకు, డాక్టర్లకు పలు సూచనలను చేశారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించాలని, అధిక సంఖ్యలో ప్రసవాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరిఖనిలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సందర్శించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సిమ్స్ ప్రిన్సిపాల్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పలువురు హెచ్వోడీలు, ఆర్ఎంఓలు, డాక్టర్లు పాల్గొన్నారు.

## మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి!!

**పేషంట్ల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి**
**సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 23 (వార్తాప్రభ ప్రతినిధి)**మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి అని సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ వైద్య అధికారులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి ఏరియా ఆసుపత్రి తనిఖీ చేపట్టారు జిఎం. పేషంట్ల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి అని తెలిపారు. అనంతరం క్యాజువాలిటీ వార్డును సందర్శించి పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. డివైసిఎంఓ డాక్టర్ అంబిక, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## అక్రమార్కులు పై కఠిన చర్యలు తీసుకుంటాం.

**కాలనీవాసులకు న్యాయం చేస్తా**
**శాసనసభ్యులు అధికపుడి గాంధీ**



**శేరిలింగంపల్లి,మే 23 (వార్తాప్రభ)**:హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 5 వ ఫేస్ లోని 650 కుటుంబాలు నివాసిస్తున్నాయి. మా సెట్ బ్యాక్ ను అక్రమంగా ఆక్రమించి రోడ్డు గా చిత్రీకరించి దొంగ పర్మిషన్ తీసుకున్నా వారి పై కఠిన చర్యలు తీసుకొని, మా సెట్ బ్యాక్ మాకు ఇప్పించాలని పీఏసీ చైర్మన్ గాంధీ ని వివేకానంద నగర్ కాలనీ లో వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన జనప్రియ నగర్ వ ఫేస్ కాలనీ వాసులు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్ 5 వ ఫేస్ లోని 650 కుటుంబాలు నివాసిస్తున్నాయి.మా సెట్ బ్యాక్ ను దొంగ పర్మిషన్ తో 25 సంవత్సరాలుగా హుడా అప్రూవర్ ప్లాన్ తో కూడిన మా సెట్ బ్యాక్ ను అపహరించే పనిలో కొంతమంది స్వార్థపరులు జిహెచ్ఎంసి ని మోసం చేసి దొంగా పత్రాలు సృష్టించి,ఆ పత్రాలతో రోడ్డు గా చిత్రీకరించి అధికారులను కూడా తప్పుద్రోవ పట్టించి,మోసం చేసిన మోసగాళ్ల భారీ నుంచి కాపాడాలని ఎమ్మెల్యే కి,కార్పొరేటర్ కి,హైడ్రా కమిషనర్ కి,జిహెచ్ఎంసి కమిషనర్ కి,జోనల్ కమిషనర్ కి,ఉప కమిషనర్ కి,ప్రతి అధికారుల చుట్టూ తిరుగుతున్నాం ఈనాటికి 16 వ రోజు నిరసన దీక్షా చేస్తున్నాం అన్నారు.ఈ రోజు చుట్టపు చూపుగా వచ్చిన డీసీ వచ్చి మీరు,సెట్ బ్యాక్ ఆక్రమణ చేసిన బిల్డర్ కలిసి మాట్లాడుకోండి అని ఉచిత సలహా ఇచ్చారనీ ఆ విధంగా వ్యక్తం చేశారు.25 సంవత్సరాల మా డాక్యుమెంట్ ప్రకారం న్యాయం చేయాలని మరోసారి ఎమ్మెల్యే గాంధీ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినదని కాలనీ వాసులు తెలియచేసారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ జనప్రియ నగర్ 5 వ ఫేస్ కాలనీ వాసులుకు న్యాయం జరిగేలా చూస్తానని, అక్రమార్కుల పై కఠిన చర్యలు తీసుకుంటామని,ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని,ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,కాలనీ వాసులు అధైర్య పడవద్దు అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జనప్రియ నగర్ 5వ ఫేస్ కాలనీ వాసులు జాగృతి వేణుగోపాల్ రావు,శేఖర్ రెడ్డి,రవి కుమార్,రామ్ కిషన్ రావు, రామాంజనేయులు,చినబాబు, ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## భారతీయులకు ద్వారాలు మూసేస్తున్నకెనడా

కెనడాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు గత కొంతకాలంగా గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. కెనడా ప్రభుత్వం స్టడీ పర్మిట్ల మంజూరులో భారీ కోత విధించడమే దీనికి ప్రధాన కారణం. ముఖ్యంగా భారతీయ విద్యార్థులపై ఈ కోత ప్రభావం తీవ్రంగా పడుతోంది. ఇమ్మిగ్రేషన్, రెఫ్యూజీ అండ్ సిటిజెన్‌షిప్ కెనడారికార్డుల ప్రకారం, 2025 మొదటి త్రైమాసికంలో కేవలం 30,640 పర్మిట్లు మాత్రమే జారీ చేయబడ్డాయి. ఇది గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 31% తక్కువ. 2024 ఇదే సీజన్‌లో దాదాపు 44,295 పర్మిట్లు మంజూరు చేయబడ్డాయి.2023 నుంచి కెనడా అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని నిర్ణయించింది. దీనికి ప్రధాన కారణం దేశంలో అధిక సంఖ్యలో వలసలు ఉండటం. విదేశీ విద్యార్థులు, కార్మికుల సంఖ్య పెరుగుదల కెనడా ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. కెనడాలో గృహ లభ్యత గణనీయంగా తగ్గడం, అద్దెలు ఆకాశాన్నంటడం కూడా ఈ కోతకు ఒక ముఖ్య కారణం. అంతర్జాతీయ విద్యార్థుల అధిక సంఖ్య గృహ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రభుత్వం గుర్తించింది.రవాణా, ఆరోగ్యం, ఇతర మౌలిక వసతులపై పెరుగుతున్న జనాభా ప్రతికూల ప్రభావం చూపుతోందని కెనడా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఒత్తిడిని తగ్గించడానికి అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను నియంత్రించడం అవసరమని భావించింది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ 2028 నాటికి దేశ జనాభాలో విద్యార్థులు, విదేశీ పనివారి సంఖ్య 5% మించకుండా చూడాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి %×=జజ% 2025కు విద్యార్థి పర్మిట్లను 4,37,000కు పరిమితం చేసింది. మొదట దీనిని 4,85,000గా నిర్ణయించినప్పటికీ, తరువాత తగ్గించారు. 2026 నుంచి ఈ సంఖ్యను స్థిరీకరించాలని ప్రణాళికలున్నాయి.కెనడాలో అంతర్జాతీయ విద్యార్థులలో భారతీయ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. 2023లో కెనడా మొత్తం 6,81,155 స్టడీ పర్మిట్లను జారీ చేయగా, వాటిలో 2,78,045 భారతీయులకు దక్కాయి. అయితే, 2024లో మొత్తం 5,16,275 పర్మిట్లలో, భారతీయులకు 1,88,465 మాత్రమే లభించాయి, ఇది గణనీయమైన తగ్గుదల. ఈ గణాంకాలు భారతీయ విద్యార్థులు కెనడాలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎదుర్కొంటున్న సవాళ్లను స్పష్టంగా తెలియజేస్తున్నాయి.స్టడీ పర్మిట్లు పొందాలనుకునే విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలను కెనడా ప్రభుత్వం కఠినతరం చేసింది. 2024 జనవరి 1 నుండి, విద్యార్థులు తమ వద్ద కనీసం 20,635 కెనడా డాలర్లు (సుమారు 12.7 లక్షల రూపాయలు) నిధులు ఉన్నట్లు నిరూపించాలి. గతంలో ఈ మొత్తం కేవలం 10,000 కెనడా డాలర్లు (సుమారు 6.14 లక్షల రూపాయలు) మాత్రమే ఉండేది. దీంతోపాటు, సంబంధిత విద్యార్థి నుంచి అనుమతి పత్రాన్ని 'డిజిగ్నేటెడ్ లెర్నింగ్ ఇన్‌స్టిట్యూషన్స్' తీసుకోవాలి.కెనడా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులకు నిస్సందేహంగా ఒక పెద్ద ఎదురుదెబ్బ. కెనడాలో ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆకాంక్ష ఉన్న విద్యార్థులు ఇప్పుడు మరింత కఠినమైన నిబంధనలు, తగ్గిన పర్మిట్ల సంఖ్యను ఎదుర్కోవలసి వస్తుంది. ఈ పరిస్థితి విద్యార్థులు ఇతర దేశాలను అన్వేషించడానికి లేదా కెనడాకు వెళ్లడానికి ముందు మరింత సమగ్రంగా ప్రణాళికలు వేసుకోవడానికి దారితీయవచ్చు. కెనడా ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలపై వలసల ప్రభావాన్ని తగ్గించడానికి ఈ చర్యలు అవసరమని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, ఇది అంతర్జాతీయ విద్యార్థుల ప్రవాహంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపవచ్చు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరిని పరామర్శించిన తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ



**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరిని తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ టీడీపీ నేతలతో కలిసి పరామర్శించారు.ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో వైద్యుల సూచనల మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే తెలుగు యువత నాయకులు దాడి మురళీకృష్ణ టీడీపీ నేతలతో కలిసి హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం సుజనా చౌదరిని పరామర్శించారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరితగతిన కోలుకొని ప్రజాసేవకు పునరంకితం కావాలని వారు ఆకాంక్షించారుతెలుగు యువత నాయకులు గడ్డిపాటి కిరణ్, బిజెపి నేతలు సప్పా శ్రీనివాస్, సయ్యద్ ఇంతియాజ్, షేక్ గఫార్ తదితరులు పరామర్శించారు.

## గురూపదేశం



నమ్మరాదు పుకారు
చేయునోయి!షికారు
నిర్ధారించుకొనుము
వాస్తవాలు ఒక మారు
వ్యాపించును వదంతి
నమ్మితే అధోగతి
పరిశీలన ముఖ్యము
అవసరమే జ్ఞానము
చెప్పుడు మాటలు చెరుపు

అధిగమిస్తే గెలుపు
ఉంటేనే మంచిది
అన్నింటిపై అదుపు
పుకార్లు పుట్టిస్తే
పుట్టగతులు ఉండవు
రాద్ధాంతం చేస్తే
సత్ఫలితాలివ్వవుజి

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

# వైశాఖమాస బహుళపక్ష ఏకాదశి శుక్రవారం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు





**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రిపై శుక్రవారం ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇంద్రకీలాద్రి క్షేత్రంలో శుక్రవారం ఆది దంపతుల సన్నిధిలో వివిధ ఆర్జిత సేవల్లో భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు. భక్తులందరికి శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనం సులభతరంగా పూర్తి అవ్వాలనే ధ్యేయంతో దేవాలయ సిబ్బంది క్యూ లైన్ల క్రమబద్ధీకరణ చేశారు.వైశాఖమాస బహుళపక్ష ఏకాదశి, శుక్రవారం సందర్బంగా భక్తులు విశేషసంఖ్యలో బారులు తీరారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ శుక్రవారం ఉదయం కుటుంబంతో సహా లక్షకుంకుమార్చన పూజలో పాల్గొన్నారు.అనంతరం వృద్దులు, వికలాంగుల కొరకు ఘాట్ రోడ్ లో ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాలు కార్యనిర్వాహణాధికారి పరిశీలించి ఓం టర్నింగ్ వరకు ప్రయాణించారు. ఈనైవేద్యం కొరకు క్యూ లైన్లు ఆపిన సందర్బంగా భక్తుల సంఖ్య అధికంగా ఉండటం చూసి, మహా మండపం 6 వ అంతస్తునుండి క్రిందకు క్యూ లైను ద్వారా చేరారు.అన్ని అంతస్తుల్లో మంచినీరు, సీలింగ్ ఫ్యాన్లు, మరుగుదొడ్లు, పసి పిల్లలకు పాలిచ్చే ఏర్పాట్లు పరిశీలించి,ఇంజినీరింగ్ సిబ్బంది కి పలు ఆదేశాలు ఇచ్చారు.మహామండపం 5 వ అంతస్తులో ఉన్న షాపులు



పరిశీలించారు. పూజా ద్రవ్యాలు, పూలు భక్తులకు అమ్మే ధరలు తెలుసుకున్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.మహా మండపం గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న సమాచారం కేంద్రం లో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ రిజిస్టర్ కార్యనిర్వాహణాధికారి పరిశీలించారు. భక్తులు ఏ సందేహాలు కొరకు ఫోన్ చేశారు అనేది నమోదు పరిశీలించి, అనంతపురం జిల్లా రాయదుర్గం కు చెందిన భక్తురాలితో మాట్లాడారు. దేవస్థానం సిబ్బంది మీరు కోరిన సమాచారం ఇచ్చారా, గౌరవంగా సమాధానం చెప్పారా అనే విషయాలు తెలుసుకున్నారు. ఆలయ సిబ్బంది చక్కగా సమాధానం ఇచ్చారని, తాము సంతృప్తి చెందామని భక్తులు పేర్కొన్నారు.ఆయా విభాగాల సహాయ కార్యనిర్వాహణాధికారులు ప్రతీ షిప్ట్ ఉద్యోగులు, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బంది తో కాలింగ్ నిర్వహించి, భక్తులతో మర్యాదగా మెలగాలని, భక్తులకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే అందుబాటులో ఉన్న పై స్థాయి వారి దృష్టికి తీసుకువెళ్లాలని గైడ్ చేయాలని సూచించారు.దేవస్థానంలో భక్తులనుండి ఇప్పటికే అన్ని విభాగాల పనితీరుపై అభిప్రాయసేకరణ జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం నుండి భక్తులకు ఫోన్ కాల్స్ వెళుతున్న సందర్భంగా దేవస్థానం ప్రతిష్ట పెంచే విధంగా సిబ్బంది పని చేయాలని కార్యనిర్వహణాధికారి కోరారు.

# లక్షల రూపాయలు స్వాహా చేసిన సైబర్ కేటుగాళ్లు

**మచిలీపట్నం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం న్యాయవాది నుండి 19 లక్షలు కాజేసిన సైబర్ కేటుగాళ్లు. కర్ణాటక నుండి డిజిటల్ అరెస్ట్ చేశామని బందరుకు చెందిన న్యాయవాదిని బెదిరించి 19 లక్షలు కాజేసిన ఘటన మచిలీపట్నం ఆర్ పేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మచిలీపట్నం కు చెందిన ఓ ప్రముఖ న్యాయవాదును కొన్ని రోజుల క్రితం డిజిటల్ అరెస్ట్ చేస్తామని సైబర్ కేటుగాళ్లు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. కేసు నుంచి తప్పించుకోవాలంటే 30 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా , న్యాయవాది 19 లక్షలు కేటుగాళ్లు ఖాతాలో జమ చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు ఆర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు మాట్లాడుతూ ప్రజలు డిజిటల్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరగాళ్లు ఇటీవల కాలంలో మచిలీపట్నంలో పలువురిని మోసం చేసి కోట్ల రూపాయలు దండుకున్నారన్నారు. డిజిటల్ మోసాలపై బందరు వాసులకు




పోలీసులు పలు సూచనలు చేశారు. డిజిటల్ అరెస్టులపై ఎవరికైనా ఫోన్ కాల్స్ వస్తే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులతో మర్యాదగా వ్యవహరించాలి

**మచిలీపట్నం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల నుండి ప్రతికూల స్పందన వస్తుందని, పనితీరు మెరుగుపరచుకొని వారితో మర్యాదగా వ్యవహరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పింఛను పంపిణీ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్ తో కలిసి పింఛను పంపిణీ అధికారులతో కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రతినెల అధికారులు ఐ వి ఆర్ ఎస్, 1100 కాల్ సెంటర్ ద్వారా ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాన్ని తీసుకుంటున్నారన్నారు. ప్రతి గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో కనీసం 5 మంది లబ్ధిదారుల స్పందనను తెలుసుకుంటున్నారన్నారు జిల్లాలో గత మూడు నెలలుగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై పింఛన్దారులలో ప్రతికూల స్పందన వస్తోందన్నారు. అందుకు గల కారణాలు సకాలంలో పింఛను ఇస్తున్నామా లేదా నగదు మొత్తం కచ్చితంగా ఇస్తున్నామా లేదా సమయానికి ఇవ్వలేకపోతే వారికి నచ్చజెప్పి. మర్యాదపూర్వకంగా మాట్లాడుతున్నారా లేదా ప్రతి ఒక్కరూ విశ్లేషించుకోవాలన్నారు. రాష్ట్ర ఉన్నతాధికారులు ఈ విషయమై చాలా తీవ్రంగా పరిగణిస్తూ




లబ్ధిదారుల నుండి ప్రతికూల ప్రభావం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఇకనైనా ప్రతికూల స్పందనలు పునరావృతం కాకుండా ఇదే మొదటి, చివరి హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. వచ్చే నెల పింఛన్ల పంపిణీ కార్యక్రమం నుండి పనితీరు మెరుగుపరచుకొని సజావుగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పింఛన్ల ఏపీఓ సతీష్, పలువురు పింఛన్ పంపిణీ అధికారులుగా ఉన్న గ్రామ వార్డు సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ అబ్దుల్ షకూర్ మృతి

## నివాళులర్పించిన పలువురు నాయకులు



**విజయవాడ పశ్చిమ, మే 23, (వార్త ప్రభ ప్రతినిధి):** పశ్చిమ నియోజకవర్గం సీనియర్ రాజకీయ మైనారిటీ నాయకులు, కృష్ణ జిల్లా వక్ఫ్ బోర్డు మాజీచైర్మన్ షేక్ అబ్దుల్ షకూర్ మృతి చెందారు. గత 5 దశాబ్దాల నుండి రాజకీయ నేపథ్యం గల కుటుంబం నుండి వచ్చిన షేక్ అబ్దుల్ షకూర్ విజయవాడ పాల్ ఫ్యాక్టరీలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. అలాగే ఆనాటి ఉదయం దినపత్రిక విజయవాడ పశ్చిమ విలేఖరిగా సమాజానికి సేవలు అందించారు. ఉద్యోగరీత్యా ఐ ఎన్ టి సి అనుబంధ విభాగంగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగి మాజీ మంత్రి ఎం.కె.బేగ్ వద్ద పిఆర్ఓగా పదవీ బాధ్యతలు చేపట్టారు. కాలక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వివిధ హోదాల్లో సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షుడిగా మూడుసార్లు, జిల్లాకాంగ్రెస్. మైనారిటీ అధ్యక్షుడిగా, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులుగా విశేష సేవలను ఆయన అందజేశారు. అటుపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా గత ఐదు దశాబ్దాలుగా మైనారిటీలకు అండ దండగ ఉన్న షేక్ అబ్దుల్ షకూర్ మృతి వార్త విన్న వెంటనే ఆయన భౌతికాయాన్ని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు. అలాగే వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జిల్లా, నగర వైయస్సార్ మైనారిటీ అధ్యక్షులు, ఎస్సీ జిల్లా అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఆయనకు నివాళులర్పించారు.

# సాంబార్ రైస్, దద్దోజనం పంపిణీ



**జగ్గయ్యపేట , మే 23 (వార్తప్రభ)**శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవి సేవా సమితి వందరోజుల చలివేంద్రం బాగంగా శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు స్టీల్ కోట్ల సెంటర్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రం లో దాత సముద్రాల సుబ్రహ్మణ్యం బ్రదర్స్ సౌజన్యంతో వారి తల్లి సముద్రాల లక్ష్మీనర్సమ్మ వర్ధంతి ( భర్త సముద్రాల గోపాలం )సందర్భంగా సాంబార్ అన్న%శీ%, దద్దోజనం పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమనకు ముఖ్య అతిథిగా కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు బోజనపల్లి కామేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సుబ్రహ్మణ్యం, పానకరరావు, భాస్కరరావు, సూర్యప్రకాశరావు, కేశవరావు వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు,వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్నం సీతారామకృష్ణ ప్రసాద్, రాయపూడి శ్రీకాంత్,వరగాని రాజశేఖర్, మహిళ విభాగం ట్రెజర్ ఊటుకూరీఅలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి మే 23 వార్తా ప్రభ ప్రతినిధి**శ్రీ కాకు సత్యనారాయణ శ్రీమతి బాల వెంగమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి హరికృష్ణ, కనపర్తి కొండలరావు శ్రీమతి రమాదేవి దంపతుల ఏకైక కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి సుదర్శిని ల వివాహ వేడుకలు విజయవాడలోని సాయి జ్యూయల్ నందు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో మానం మల్లికార్జున రావు దంపతులు, మానం కిరణ్ దంపతులు, మానం రాజకుమార్ దంపతులు, నూతలపాటి వెంకటేశ్వర్లు దంపతులు, రాములు దంపతులు, లక్ష్మణ దంపతులు, మర్రి నారాయణ దంపతులు, మానం వారి కుటుంబ సభ్యులు, నూతల పాటి వారి కుటుంబ సభ్యులు, మర్రి వారి కుటుంబ సభ్యులు, కాకు వారి కుటుంబ సభ్యులు, కనపర్తి వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# వయస్సు చిన్న మనసు పెద్ద.



**మచిలీపట్నం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులకు, గర్భిణీలకు ఆర్థిక సాయం అందించిన యువకుడు.మానవసేవే మాధవసేవ అని చిన్నతనంలో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన మాటలను తూచా తప్పకుండా నేటికీ పాటిస్తున్నాడు ఓ యువకుడు. మచిలీపట్నంకు చెందిన తుమ్మల భాను అనే యువకుడు గత నాలుగు సంవత్సరాల నుండి పేదలకు తన వంతు సహాయం చేస్తున్నాడు. మచిలీపట్నం బస్టాండ్ బేబీ సెంటర్ కాంప్లెక్స్ లో ఉన్న అనాధలైన వృద్ధులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన చేతుల మీదగా వృద్ధులకు ఆహారాన్ని పంపిణీ చేశాడు. ఇదే విధంగా ప్రతిరోజు వృద్ధులకు ఏదో ఒక సందర్భంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా తన వయసుకు మించి ఆర్థిక సాయం చేయడం ఆ యువకుడి ప్రత్యేకత. వృత్తిరీత్యా సిల్వర్ బిజినెస్ చేస్తూ తనకొచ్చిన ఆదాయం లోనే పేదలకు సాయం చేస్తున్నాడు. పదో తరగతి పాస్ అయి ఇంటర్మీడియట్ చదవలేని ఇద్దరు పేద విద్యార్థులను తుమ్మల భాను మొదటి సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లించి చదివిస్తున్నాడు. ప్రస్తుతం ఆ విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి రెండో సంవత్సరానికి ప్రమోట్ అయ్యారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తూ వైద్య ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందించాడు. చిన్న వయస్సులో పేదవారైనా వృద్ధులకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడు.

# ఆటోనగర్ యూనియన్ నూతన ప్రెసిడెంట్ గా శ్రీరామ వెంకట దుర్గాప్రసాద్ ఎన్నిక



**మచిలీపట్నం మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఆటోనగర్ యూనియన్ నూతన ప్రెసిడెంట్ గా శ్రీ రామ వెంకట దుర్గాప్రసాద్ ( మెకానిక్ నాని)ను, కార్యదర్శిగా కొప్పునేని రాఘవులు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకట దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆటోనగర్ లో ఉన్న సమస్యలను తీర్చి మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తానని అన్నారు. శ్రామికుల అవసరాలకు అనుగుణంగా ఆటోనగర్ ను తీర్చిదిద్దుతామని తెలిపారు. నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన శ్రీ రామ వెంకట దుర్గాప్రసాద్ ను పలువురు అభినందించారు. శ్రామికులకు కర్షకులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకొని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

# 1/2019 సర్క్యులర్ అమలుపై హర్షం

**ఇబ్రహీంపట్నం మే 23(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1/2019 సర్క్యులర్ అమలపై హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు.ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టినా ఉద్యమాల ఫలితంగా 19.05.2025 రాష్ట్ర కమిటీ ఈడీల తో చర్చలు ఫలించి 1/2019 సర్క్యులర్ ను అమలుకు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం డిపో లో డిపో కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సర్క్యులర్ అమలుకు అంగీకరించిన మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు, రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్రహీంపట్నం డిపో ఎన్ఎంయు కమిటీ ధన్యవాదాలు తెలిపారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో లో డిపో అధ్యక్షులు బీవీ ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ జే ఆంజనేయులు,శేషగిరి, డ్రైవర్ అసోసియేషన్ కార్యదర్శి రావు,గ్యారేజ్ అధ్యక్షులు శంకర్,మహిళా కార్యదర్శి శ్రీదేవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్**

**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి పనిచేస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. 49 వ డివిజన్ లో శుక్రవారం కార్పొరేషన్ నిధులు రూ 77 లక్షలతో జి.ఎల్.ఎస్ ఆర్ కాంపౌండ్ వాల్, కృపానందం విధి లోని రిటైనింగ్ వాల్, పనులకు శంకుస్థాపన అదేవిధంగా వీరయ్య వీధి కొండ ప్రాంతంలో ఆర్ సీ సీ రిటైనింగ్ వాల్ , కొండ్రు వారి వీధిలో ర్యాంపుల నిర్మాణానికి ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు,కార్పోరేటర్లు బుల్లా విజయ్ కుమార్, మైలవరపు దుర్గారావు, గుడివాడ నరేంద్ర రాఘవ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, (చంటి) మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి పెదబాబు తదితరులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్



మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. గత వైసీపీ పాలనలో పశ్చిమ అభివృద్ధిని విస్మరించారన్నారు .కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో పశ్చిమానికి మహర్దశ వచ్చిందని ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దిక్సూచిగా మారిందన్నారు. 49 వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పెండింగ్ లో ఉన్న పనులు మరియు పలు సమస్యలను ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా పురపాలక శాఖ మంత్రి నారాయణ తో మాట్లాడి త్వరితగతిన పరిష్కరిస్తున్నారని అన్నారు. నిధుల మంజూరుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి కి కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ ధన్యవాదములు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు పియూష్ దేశాయ్, కొమరకిరణ్, వై విశ్వేశ్వరరావు, పల్లెపోగు ప్రసాద్ , చినబాబు పట్నాయక్,సరిపిళ్ళ అశోక్, మీసాల సాంబశివరావు, కొడవటి గంటి విక్టోరియా, ఎర్ర సునీత, తదితరులు పాల్గొన్నారు...

## డిసిల్టింగ్ పనులు పూర్తిస్థాయిలో జరగాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో డీజిల్టింగ్ పనులను పూర్తిస్థాయిలో చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వెహికల్ డిపో, రైల్వే స్టేషన్, జండా చెట్టు, నైజాం గేట్ గాంధీ హిల్, కృష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద గల ఔట్ఫాల్ డ్రైన్లను, ఎంజీ రోడ్, బి ఆర్ పి రోడ్, నెహ్రూ రోడ్, లో బ్రిడ్జి ప్రాంతం, గణపతిరావు రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో రోడ్లపైన నీరు నిల్వ ఉండకుండా ఖచ్చితంగా ప్రతిరోజు డిసిల్టింగ్ పనులను చేస్తూ, నగరంలోని డ్రైన్ లలో డీసిల్టింగ్ పనులను వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద ఎస్కలేటర్ ను పెట్టి ఫ్లోటింగ్ గార్బేజ్ ను త్వరితగతిన తీయించాలని, డ్రైన్ పైనున్న స్లాబ్ ని తీసేసి డీసిల్టింగ్ ప్రక్రియ సజావుగా చేసేందుకు గ్రిల్ పెట్టవలసిందిగా అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజారోగ్యం అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సానిటరీ సూపర్వైజర్ ఓమేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు వార్డులోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు వార్డులోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలి అని అన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో ని నూతన భవనం లో గల మీటింగ్ హాల్ నందు వార్డ్ స్పెషల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు, వార్డ్ లో ఉన్న ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించాలని అక్కడున్న సచివాలయం సిబ్బందితో అవార్డులో గల సమస్యలన్నీ తెలుసుకొని తక్షణమే పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయం తో గల సమస్యలను స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన ఆ సమస్యను పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు తాము ఏ శాఖకు సంబంధించిన, వార్డులో గల ప్రతి శాఖకు సంబంధించిన సమస్యపై వారి చర్యలు తీసుకునేటట్టు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథరెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్స్ సంజయ్ రత్నకుమార్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, పి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, వార్డ్ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్టును ఉత్పత్తి చేయాలి



**ఇబ్రహీంపట్నం, మే 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ద్వారా వర్మీ కంపోస్టును ఉత్పత్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి సూచించారు. మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. క్లాప్ మిత్రలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నళిని ఆశాలత, డిప్యూటీ ఎంపీడీవో వి.మనోజ్, గ్రామ కార్యదర్శి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## యోగా దిన చర్యలో యోగ భాగస్వామ్యం కావాలి.






**విజయవాడ పశ్చిమ, మే 23 :- (వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలోని సితార సెంటర్ సమీపంలో ఉన్న జువెనైల్ బాయ్స్ అబ్జర్వేషన్ హోమ్ (ప్రభుత్వ బాలల పరిశీలన గృహము)లో శుక్రవారం దత్త క్రియా యోగా సెంటర్ సహకారంతో కెబిఎన్ కళాశాలలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్లు యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. కేబీఎన్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు డి.హేమ చంద్రరావు వివిధ యోగ అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్.సాంబ శివరావు నాడి సుద్ది వ్యయామాలు, ఆసనాలు, ప్రాణాయామాలు వంటి అనేక యోగ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ కే పి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ వి.నారాయణ రావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణ వేణి ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో రోజువారి దినచర్యలో యోగ భాగస్వామ్యం కావాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్.ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్.కె.రామ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి.పవన్ కుమార్, ఎం.శాంతిబాబు, పి.గౌతమి దేవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విజయవాడలోని ప్రభుత్వ అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ సూపరింటెండెంట్ పి.రామ్ మోహన్ రెడ్డి, ఎన్టిఆర్ జిల్లా ఇన్స్టిట్యూషన్ కేర్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వి.దుర్గా ప్రసాద్, ఇంటెక్ ప్రొబేషన్ ఆఫీసర్ ఎం.అలీ హుస్సేన్ బేగ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

## ఫ్రైడే డ్రైడే తో మలేరియా డెంగ్యూ దూరం

**విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**







**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఫ్రై డే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం ఉదయం నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, భాను నగర్ వద్ద ఫ్రై డే- డ్రై డే అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు.మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు ,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని సిబ్బంది అక్కడ ఉన్న ప్రజలకు తెలిపారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం దానిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అవ్వడం ద్వారా మలేరియా , డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనమందరం సిద్ధంగా ఉండాలని అన్నారు.కార్యక్రమంలో నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్య నాయక్, అధికారులు, సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు,ఏ.ఎన్.ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి కోలుకోవాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి ) త్వరితగతిన కోలుకొని ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఏపీ వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంద్రకీలాద్రి పైన దుర్గ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల లండన్ పర్యటనలో గాయపడిన సుజనా చౌదరి కుడి భుజానికి శస్త్ర చికిత్స జరగడంతో ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే.తొలుత భవానిపురం ఎన్డీఏ కార్యాలయం నుంచి త్రీ చక్ర వాహనాల ద్వారా ర్యాలీ నిర్వహించి వికలాంగులు సంఘీభావం వ్యక్తపరిచారు. అనంతరం భవానిపురం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏపీ వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మా అందరి వికలాంగుల సంక్షేమం కోసం కట్టుబడి మా అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరగా కోలుకుంటారని ఆయన ఆకాంక్షించారు. వికలాంగుల సంక్షేమంతో పాటు అన్ని వర్గాల అభివృద్ధి, కోసం ఆయన కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే త్వరగా తిరిగి కోలుకొని ప్రజా సేవలో పాల్గొనాలని వికలాంగులమందరం దుర్గమ్మని ప్రార్థించామని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సుజనా చౌదరికి ప్రమాదం జరగటం దురదృష్టకరమన్నారు.దేవుని దీవెనలతో, అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యే సుజనా చౌదరి కోలుకుంటున్నారని అడ్డూరి శ్రీరామ్ అన్నారు. జనసేన 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవకై పాటుపడుతూ నియోజకవర్గ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నా ఎమ్మెల్యే సుజనా చౌదరి గాయపడటం బాధాకరమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఎమ్మెల్యే సుజనా చౌదరి త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, వికలాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి నూర్ అహ్మద్, కార్యదర్శి రామారావు, మహిళా కార్యదర్శి ఎస్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఫలప్రదంగా ముగిసిన వాగ్దేవీ బాల సంస్కార శిక్షణా తరగతులు

విజయనగరంమే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి) విద్యార్థులకు సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాన్ని పరిచయం చేసేందుకు, వాటిని పరిరక్షించాలనే లక్ష్యంతో వాగ్దేవీ సమారాధనం వ్యవస్థాపకులు డాక్టర్ స్వప్న హైందవి వాగ్దేవీ బాల సంస్కార శిక్షణా తరగతులను తెలుగు భాషా పరిరక్షణ సమితి తో కలిసి సంయుక్తంగా పది రోజులు పాటు విజయ నగరంలోని గురజాడ స్వగృహంలో ఏర్పాటు చేశారు .ఈ శిబిరం ఫలప్రదంగా ఈరోజు ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహారాజా సంగీత నృత్య కళాశాల పూర్వ ప్రాచార్యులు అనురాధ పరశురాం మాట్లాడుతూ ప్రపంచంలో సర్వోత్కృష్ట ములైన కావ్యాలు, దార్శనిక గ్రంథాలు, శాస్త్రాలు, నైతిక గ్రంథాలు సంస్కృత వ్మాయంలో వెల్లి విరిసాయని, అపారం, గంభీ రమైన సంస్కృత సారస్వత సాగరంలో, తరంగిణులు ఎన్నో కలిసాయని అన్నారు.

## మధ్యతరగతి వర్గాల ప్రజల కోసం కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్..

**ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని48 వ డివిజన్ బ్రహ్మంగారిమఠం, తమ్మిన పోతురాజు విఎంసి కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని స్థానిక కార్పొరేటర్ అత్తలూరి ఆదిలక్ష్మి పెదబాబు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు అనుగుణంగా ప్రశాంతమైన వాతావరణంలో వివాహాలను జరుపుకోవడానికి కళ్యాణమండపం నిర్మించడం జరిగిందన్నారు. పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలు తమ సామాజిక కార్యక్రమాలను నిర్వహించడానికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో సుమారు రూ 72 లక్షలతో 48 వ డివిజన్ లో రెండు కళ్యాణ మండపాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మండపాలను సద్వినియోగం చేసుకోవాలని అడ్డూరి శ్రీరామ్ కోరారు. ఈ సందర్భంగా కూటమినేతలు అడ్డూరి శ్రీరామ్ ను , ప్రత్తిపాటి శ్రీధర్ ను సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు వేవిన నాగరాజు, దుర్గారావు, కూర్మారావు,డి దుర్గారావు, జగదీష్, దుక్కా సాంబశివరావు, దేవిన హరిప్రసాద్,శ్రీను, రాజు , ఆనంద్,సిహెచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్**



**విజయవాడ పశ్చిమ మే 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజారోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి 30 మంది లబ్ధిదారులకు రూ 15 లక్షల 61 వేల ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా సీఎం సహాయనిధి ద్వారా పేదవర్గాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నాణ్యమైన వైద్యాన్ని సామాన్యులకు ఉచితంగా అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు.ఎలాంటి పక్షపాతం లేకుండా రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ నిధులు , ఎల్.ఓ.సీ లను కూటమి ప్రభుత్వం విడుదల చేస్తుందని అడ్డూరి శ్రీరామ్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య, మైలవరపు దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్, అత్తులూరి ఆదిబాబు, బుల్లా విజయ్ కుమార్, ప్రత్తి నాగేశ్వరరావు, పీ వీ చిన సుబ్బయ్య,బొడ్డుపల్లి శ్రీనివాస్,రెడ్డిపల్లి రాజు, ప్రదీప్ రాజ్, తిరుపతి అనూష, బుదాల నందకుమారి ,వెంపలి గౌరీ శంకర్, ఏలూరి సాయి శరత్, బాదర్ల శివ, పచ్చిపులుసు ప్రసాద్, దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ జయంతి సందర్భంగా పూజ కార్యక్రమం లో పాల్గొన్న**

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దంపతులు



**జగ్గయ్యపేట మే 23 (వార్తప్రభ )** హనుమాన్ జయంతి సందర్భంగా గురువువారం జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గ్రామంలోని శ్రీ గురుధాం ధర్మక్షేత్రం నందు శివ శ్రీ గురుదంపతుల ఆధ్వర్యంలో చతుర్ముఖ ఆంజనేయ స్వామి సన్నిధిలో ద్వజారోహణ%శీ%, పూజ,హారతి కార్యక్రమం మరియు శోభాయాత్ర పాల్గొని గురుధాం ధర్మక్షేత్రం నందు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని గురువు ఆశీర్వానాన్ని అందుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ వారి సతీమణి శ్రీరాం శ్రీదేవి టఅమ్మాజీఊ దంపతులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. హిందువుల ఐక్యతకు,సమైక్యతకు నిదర్శనంగా హనుమాన్ జయంతి నిలుస్తుంది అని,శ్రీరాముడి బంటు హనుమాన్ ఆశీస్సులు అందరికీ కలగాలని, ఆంజనేయ స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో ఆంజనేయుడు ఉంటాడని ఆంజనేయస్వామి ఉన్న గ్రామం సుఖశాంతులతో ఉంటుందన్నారు.

## వైభవోపేతంగా పోతినేని వారి వివాహ రిసెప్షన్..

● పాల్గొన్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,మే 23 (వార్తాప్రభ) :** నిజామాబాద్ ఆర్మూర్ రోడ్డు శ్రీ రామ గార్డెన్స్ లో కీర్తిశేషులు శ్రీమతి పోతినేని ఓబులమ్మ మరియు కీర్తిశేషులు పి ఎల్ నరసింహారెడ్డి గారి దివ్య ఆశీస్సులతో శ్రీమతి శ్రీ పోతినేని నాగమణి యాదవ్ - పాములేటి యాదవ్ ఆహ్వానంలో వారి ప్రథమ పుత్రుడు చిరంజీవి నవీన్ యాదవ్ తో శ్రీమతి శ్రీ మైస లత - ఆశన్న గార్ల ప్రథమ పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి దివిజ వివాహం జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమం గురువారం ఐ కన్వెన్షన్ హాల్లో అమీన్పూర్ లో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో నిత్యం సుఖసంతోషాలతో ఎల్లవేళలా ఆనందంగా జీవించాలని అష్టైశ్వర్యాలతో తులతూగాలని నేటి సమాజానికి తమ వివాహ బంధం ఆదర్శం అవ్వాలని దీవించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి జగదీశ్వర్ గౌడ్, కే ప్రకాష్ యాదవ్, డిఎస్పి, సురేష్ యాదవ్ ఆర్టీసీ, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బిల్డర్ ప్రసాద్ యాదవ్, బీసీ నాయకులు భేరి ఆంజనేయులు యాదవ్, బాల్ రెడ్డి, రాజబోయిన కుమార్ యాదవ్, రాజపోయిన కృష్ణ యాదవ్, ప్రకాష్ యాదవ్, విద్యావంతుల ఐక్యవేదిక సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారావు యాదవ్, అందెల కుమార్ యాదవ్, అందేలా సత్య నారాయణ యాదవ్, భేరి చంద్రశేఖర్ యాదవ్ శివ కుమార్ యాదవ్, డొక్కు వెంకటేశ్వర్లు యాదవ్, దౌల్తాబాద్ మల్లేష్ యాదవ్, డప్పు కొట్టు హరిబాబు యాదవ్, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, పెరుగు రమేష్ యాదవ్, మారబోయిన రాజు యాదవ్, తుమ్మటి మల్లేష్ యాదవ్, చింతల రాజు యాదవ్, పోతినేని వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఉభయ తెలుగు రాష్ట్రాల రహదారికి మహర్దశ



**విస్సన్నపేట,మే 23 (వార్తాప్రభ) :** ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలను కలుపుతూ ఏర్పడిన సత్తుపల్లి రోడ్డును వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు శ్రీకారం చుట్టారు. చెరువు సంబంధిత భూమి ఆక్రములకు గురి కావడంతో సువిశాలమైన రహదారిని ఏర్పాటు చేసే ప్రక్రియలో భాగంగా ఆక్రమణ దారుల పేర్లు సేకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు , ఏ ఎస్ ఐ సక్రు నాయక్ రెవెన్యూ పోలీస్ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛందంగా ఖాళీ చేసే విధంగా ఆక్రమణదారులను పిలిపించి మాట్లాడతాం అని మీడియా సమావేశం నందు చెప్పారు.

## వైభవంగా జయాన్ష్ ఉయ్యాల వేడుక..



**చల్లపల్లి/అవనిగడ్డ,మే 23 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాస్ మనుమడు, పారిశ్రామిక వేత్త , టిడిపి యువనేత గుత్తికొండ వంశీ - శ్రీజ దంపతుల కుమారుడు జయాన్ష్ ఉయ్యాల వేడుక వైభవంగా జరిగింది. ఆర్ కె కన్వెన్షన్ లో ఆహ్లాదకరమైన వాతావరణంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన జయాన్ష్ ఉయ్యాల వేడుకలో అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు , పార్టీ సీనియర్ నాయకులు సజ్జా చలపతి రావు,డిసి చైర్మన్ నిడమానూరి దిలీప్,మండవ బాలవర్ధి ,బొబ్బా గోవర్ధన్ , మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు అధికార అనధికార ప్రముఖులు పాల్గొని జయాన్ష్ ను ఆశీర్వదించారు.

## మల్లవోలులో కిశోరీ వికాసం



**పెడన,మే 23 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలంలోని మల్లవోలు గ్రామంలోని ముతరాసిపాలెం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం నాడు కిశోరి వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కిశోరి బాలికల నుద్దేశించి మాట్లాడుతూ బాలికలకు చదువు దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను ఆమె వివరించారు. పలు విషయాలపై తల్లిదండ్రులకు సామాజిక స్పృహ అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా బ్యానర్ ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాముతో విద్యావికాస్ చిన్నారుల "అభినందనోత్సవం"





**గుడివాడ,మే 23 (వార్తాప్రభ) :** గురువారం సాయంత్రం విద్యావికాస్ ప్రాంగణంలో జరిగిన అభినందనోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు వెనిగండ్ల రాము ముఖ్య అతిథిగా విచ్చేసి 10వ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన చిన్నారులకు అభినందనలు తెలియజేసి బహుమతులు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయినుండే ఇలా అన్నిటిలో శిక్షణ పొందితే చిన్నారులు అధ్భుతమైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. అలాగే పదవ తరగతిలో అత్యధిక మార్కులు పొందిన చిన్నారులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని 10వ తరగతి చిన్నారులు సాధించడంలో విద్యావికాస్ ఫౌండర్ డైరెక్టర్ ముప్పాళ్ళ సుబ్బారావు కృషి మరువరానిదని అన్నారు. తొలుత విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో విద్యావికాస్ చిన్నారులు అత్యద్భుతంగా అత్యధిక మార్కులతో విజయదుందుభి మ్రోగించారని, కొల్లారెడ్డి పూర్ణిమ 590 మార్కులతో పాఠశాల ప్రథమరాలుగా, 588 మార్కులతో సంకురాత్రి లక్ష్మీ నరసింహ నాగసాయి ద్వితీయ స్థానంలో, 584 మార్కులతో పెరుమాళ్ళు తరణీసాయి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. అంతే గాక విద్యావికాస్ చిన్నారులకు ప్రాథమిక స్థాయి నుండే వివిధ అంశాలలో ప్రావీణ్యం పొందడానికి ఏర్పాటు చేసిన వాటిలో సంస్కృత భాష కూడా ఒకటని, దానిలో భాగంగా సంస్కృతభారతీ సంస్థ తరుపున సంస్కృత అధ్యాపకురాలు భవాని పెన్నమనేని సంస్కృత భాషలో నిర్వహించిన సరళ పరీక్షలో 200 మంది విద్యార్థులు పాల్గొని అందరూ కృతార్థులైయ్యారన్నారు. ఈ అభినందనోత్సవానికి గౌరవ అతిథులుగా పాల్గొన్న లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వై.పి.సి. ప్రసాద్, గుడ్లవల్లేరు జూనియర్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్ నిమ్మగడ్డ కృష్ణారావు, గుడివాడ కె.టి.ఆర్ మహిళా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ యన్. ధవేశ్వరిలు చిన్నారులకు ఆశీస్సులు అందజేసారు. ఈ కార్యక్రమంలో విద్యావికాస్ ఉపాధ్యాయ సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది మరియు చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్య నైపుణ్యాలు & కెరీర్ మార్గదర్శకత్వం





**గుడివాడ,మే 23 (వార్తాప్రభ) :** గుడివాడ ప్రాజెక్ట్ నందు గల గుడివాడ -2 సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. 13వ వార్డ్ 1 & 3 అంగన్ వాడి కేంద్రంలో జరిగిన కిషోరి వికాసం కార్యక్రమంలో ఏసిడిపిఓ ఎం పద్మావతి, 34వ వార్డు ఎంఎస్‌కె బి. రేణుకా దేవి లు హాజరయ్యారు. పద్మావతి మాట్లాడుతూ బాలికలకు ఉన్నత విద్య నైపుణ్యాల గురించి విశదీకరించారు. చదువుకునేటప్పుడు ఎలాంటి మెలకువలు, జాగ్రత్తలు తీసుకోవాలి అనేది వివరించారు. రేణుకా దేవి మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్ గురించి బాలికలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సహాయకురాలు రామలక్ష్మి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్ పరిధిలో.. :** కిశోరి వికాసం వేసవి శిక్షణా తరగతులలో భాగంగా శుక్రవారం ఉన్నత విద్య నైపుణ్యాలు మరియు కెరీర్ మార్గదర్శకత్వం గురించి గుడివాడ రూరల్ లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లింగవరం ఎం.ఎస్.కె హారిక మాట్లాడుతూ కిశోరి బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యాలను ఎలా పొందవచ్చో అవగాహన కలిగించారు. అలాగే విద్యను కొనసాగించడానికి మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి విద్య మరియు శిక్షణ ద్వారా కళాశాలలు, విశ్వవిద్యాలయయాలు మరియు సాంకేతిక శిక్షణ సంస్థల ద్వారా కోర్సులు తెలుసుకోవచ్చునని కిశోరి బాలికలకు తెలియజేసినారు. ఇందులో లింగవరం మరియు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ సమస్యలను మహానాడు తీర్మానంలో పెట్టాలంటూ ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి..

● కృష్ణా జిల్లా మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,మే 23 (వార్తాప్రభ) :** జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో నిర్వహించిన కృష్ణాజిల్లా మహానాడులో జిల్లా టిడిపి నాయకత్వం మరియు సహచర ఎమ్మెల్యేలతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం మధ్యాహ్నం పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహానాడు సభా వేదికపై ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మనందరికీ పండగ లాంటి టిడిపి మహానాడుకు ముందు జరుగుతున్న సన్నాక సమావేశంలో పాల్గొనడం సంతోషకరమన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంతో పాటుగా గుడివాడలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గుడివాడలో సమస్యలు తీష్ట వేసుకున్నాయని చిన్నపాటి సమస్యలను పరిష్కరిస్తున్నప్పటికీ, పెద్ద సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. గుడివాడ సమస్యలపై జిల్లా టిడిపి నాయకత్వం చొరవ తీసుకొని, గుడివాడ సమస్యలను తీర్మానంలో పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గుడివాడ బస్టాండ్ సమస్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కంకిపాడు రహదారికు నాలుగు కిలోమీటర్ల మేర మరమ్మత్తులు చేయకపోవడంతో సమస్య అలాగే ఉందని, తక్షణ- వసరంగా గుర్తించి పామర్రు నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు కిలోమీటర్ల రహదారి మరమ్మత్తుకు అవసరమైన 90 లక్షల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నందివాడ మండలంలో ఆక్వా ఫుడ్ ప్రాసెస్ యూనిట్, గుడివాడలో బీసీ ఫంక్షన్ హాల్, ముస్లిం సాధికార, నిర్మాణం ఎస్సీ స్మశాన వాటిక ఏర్పాటుతో పాటుగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలా, పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన 100ఎకరాల ఎస్ఈ సెజ్ భూములను కేటాయిస్తూ తీర్మానం పెట్టాలని రాము విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి చెందిన గుడివాడ రూపకల్పనే నా లక్ష్యం.. ఎమ్మెల్యే రాము

● గుడివాడ అభివృద్ధికి రూ.136 కోట్ల నిధులు మంజూరు.. కొద్ది రోజుల్లోనే అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ పూర్తి..



**గుడివాడ,మే 23 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణ అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుండి రూ.136 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియజేశారు. మంజూరైన నిధులతో అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ కూడా త్వరలో పూర్తవుతుందని ఆయన వెల్లడించారు. స్థానిక రాజేందర్ నగర్ లోని ఆయన స్వగృహంలో ఏపీ అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్, సెంట్రల్ డిజైన్ ఆఫీస్ మరియు మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో సిఆర్డిఏ, అమృత 2.0, స్పెషల్ గ్రాంట్, కింద మంజూరైన నిధులతో పట్టణంలో చెయ్యనున్న అభివృద్ధి పనులను, అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. తర-వాత ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధికి వివిధ ప్రభుత్వ శాఖల నుండి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఏపీ సిఆర్డిఏ నుండి రూ.8కోట్లు,స్పెషల్ గ్రాంట్ కింద రూ.10కోట్లు, అమృత 2.0లో భాగంగా రూ.116.34కోట్లు, జనరల్ ఫండ్స్ నుండి రూ.1.56కోట్లు మొత్తం రూ.136కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. మంజూరైన నిధులతో పట్టణంలోని పురపాలక సంఘ రెండు సమ్మర్ స్టోరీ ట్యాంకుల అభివృద్ధి, 13కిలోమీటర్ల మేర డ్రైనేజీల అభివృద్ధి, ఎస్టిపి నిర్మాణం జరుగుతుందన్నారు. వీటితోపాటుగా పట్టణంలోని మెయిన్ రోడ్డు, అంతర్గత రహదారుల నిర్మాణ పనులు కూడా జరుగుతాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇప్పటికే అభివృద్ధి పనుల డిపిఆర్లు సిద్ధం చేశామని, కొద్ది రోజుల్లోనే టెండర్ల ప్రక్రియ పూర్తి అవుతుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. గుడివాడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాను, అభివృద్ధి చెందిన గుడివాడ రూపకల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఏపీ అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ ఎస్.ఈ.నరసింహారావు, సెంట్రల్ డిజైన్ ఆఫీస్ ఎస్.ఈ.శివకుమార్, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, మున్సిపల్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్, సిఆర్డిఏ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దాసాంజనేయ స్వామి వారి గ్రామోత్సవం

**హనుమాన్ జంక్షన్, మే 23 (వార్తాప్రభ) :** నూజివీడు రైల్వే ఫ్లైఓవర్ వేంచేసి ఉన్న శ్రీ సీతారామ దాసాంజనేయస్వామి వారి 75వ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా మూడవ రోజు శుక్రవారం స్వామివారి గ్రామ సేవ ఊరేగింపు కార్యక్రమము వైభవంగా నిర్వహించారు. సీతారామపురం, ఏపూరు, బాపులపాడు, రైల్వే స్టేషన్ మరియు హనుమాన్ జంక్షన్ ల్లో ఈ యాత్ర కొనసాగింది. ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 7 గం.ల వరకు హరేరామ హరేరామ రామ రామ హరే హరే హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే ఏక నామము శ్రీ వెంకటేశ్వర భక్త బృందం (రెడ్డి ఈశ్వర్ కుమార్) వారిచే మరియు సాయంత్రం 7 గం.ల నుండి భజన కార్యక్రమములు జరిగాయి. ఈ కార్యక్రమాల అన్నిటిని ఆలయ శాశ్వత ధర్మకర్తలు అయిన పల్నాటి సత్యనారాయణ,చోడే వెంకయ్య కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.



## ఈ సెట్ పరీక్షల్లో వికాస్ రెయిన్బో పాఠశాల పూర్వ విద్యార్థినికి 57వ ర్యాంక్



**గుడివాడ,మే 23 (వార్తాప్రభ) :** గురువారం విడుదలైన 2025 ఈ సెట్ పరీక్ష ఫలితాలలో గుడివాడ వికాస్ రెయిన్బో పూర్వ విద్యార్థిని అద్భుత ప్రతిభ చూపి సంచలన ర్యాంకు సాధించింది. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈసెట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 57వ ర్యాంకు సాధించిన పాఠశాల విద్యార్థిని తురక మోనాలిసాను సత్యనారాయణపురం లోని వికాస్ రెయిన్బో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ పుట్టి రామచంద్రశేఖర్ మరియు అధ్యాపకులు శుక్రవారం ఉదయం అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామచంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంతో పోటీతత్వం కలిగిన ఈసెట్ పరీక్షల్లో తమ పాఠశాల పూర్వ విద్యార్థిని మోనాలిసా 57వ ర్యాంకు సాధించడం గొప్ప విషయం అన్నారు. మోనాలిసాను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రాథమిక దశలోనే వికాష్ రెయిన్బో పాఠశాలలో నేర్పిన అంశాలు తనకు ఇప్పుడు ఎంతో ఉపయోగపడుతున్నాయని విద్యార్థిని మోనాలిసా పేర్కొన్నారు. కరస్పాండెంట్ రామచంద్రశేఖర్, అధ్యాపకులకు మోనాలిసా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం అరుణ, ప్రైమరీ హెచ్.ఎం వాణి, బయాలజీ సీనియర్ ఫ్యాకల్టీ విజయ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తును కాపాడే అమ్మ మొక్క..

-కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు




**గుడివాడ,మే 23 (వార్తాప్రభ) :** శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము యొక్క ఆదేశాల మేరకు 30 వ వార్డు ధనియాల పేట రజకుల చెరువు గట్టు వద్ద మహాలక్ష్మి స్వయం సహాయక గ్రూప్ ఆధ్వర్యంలో "చెట్టు కోసం మహిళలు" మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాగరాజు మీడియాతో మాట్లాడుతూ మొక్క అమ్మలాంటిదని, అమ్మ పిల్లలను ఎలా సంరక్షిస్తుందో మొక్క కూడా భావితరాల భవిష్యత్తును అలా సంరక్షిస్తుందన్నారు. అందుకే ఈ కార్యక్రమానికి ఉమెన్ ఫర్ ట్రీ అని పేరు పెట్టడం జరిగిందన్నారు. అమ్మ వల్ల పిల్లలకు ఎంత ప్రయోజనం ఉంటుందో మొక్క వల్ల భావితరాల ప్రజలకు అంత ప్రయోజనం ఉంటుందని నాగరాజు తెలియజేశారు. అందుకే ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి భావితరాల భవిష్యత్తుకు పునాది వేయాలని నాగరాజు పిలుపునిచ్చారు.

## కొడాలి నాని కదలికలపై నిఘా పెట్టండి - డీజీపీకి ఫిర్యాదు చేసిన తెదేపా నేత

**గుడివాడ,మే 23 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఆక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆయన కదలిక పై నిఘా పెట్టాలని డీజీపీకి తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. అనారోగ్య సమస్యల పేరుతో ఆయన అమెరికా వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో నాని పాస్పోర్టు సీజ్ చేయాలని కోరారు. దీని పై కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు పరిశీలన చేస్తున్నారు. 2019లో నాని పాస్పోర్టు కోసం దరఖాస్తు చేసుకోగా.. అప్పటికే ఆయనపై పలు కేసులు ఉండడంతో తిరస్కరించారు. వైకాపా హయాంలో వచ్చిందేమోనని రికార్డులు పరిశీలించగా పాస్పోర్టు లేదని పోలీసులు గుర్తించి నట్లు సమాచారం. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా లుక్అవుట్ నోటీసుల జారీకి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం రీజనల్ పాస్పోర్టు కార్యాలయానికి వివరాలు కోరుతూ పోలీసులు గురువారం లేఖ రాశారని తెలుస్తోంది.

## అటల్ బిహార్ వాజ్పేయి మెమోరియల్ ట్రోఫీ ఆంధ్రా నుండి ముగ్గురు క్రీడాకారులు ఎంపిక








**ఆగిరిపల్లి,మే 23 (వార్తాప్రభ) :** ఈ నెల 24 నుండి 27వ తేదీ వరకు రాయపూర్లో జరగనున్న "అటల్ బిహారి వాజ్పేయి మెమోరియల్ ట్రోఫి 2025" టోర్నమెంట్లో ఆంధ్రా నుండి ముప్పిడి కిషోర్ బాబు, బెజవాడ యశోద కృష్ణ, యాళ్ళ సత్తిబాబు ఎంపికైనట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ డిఫరెంట్లీ ఎబుల్డ్ క్రికెట్ కమిటీ అసోసియేషన్ చైర్మన్ యడ్లపల్లి సూర్యనారాయణ, (శారీరక వైకల్య క్రికెట్) సభ్యులు రామన్ సుబ్బారావు, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లో డి.సి.సి.ఐ. భారతదేశంలోని అన్ని రాష్ట్రములలోని ప్రతిభగల క్రీడాకారులను ఎంపికచేసి 6 జట్లుగా విభజించి పోటీలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సూర్యనారాయణ తెలిపారు. ఈ టోర్నమెంట్లో ఆంధ్రనుండి ముగ్గురు క్రీడాకారులు ఎంపికవ్వడం రాష్ట్రానికి గర్వకారణమని, వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకుని క్రీడాకారులు తమన ప్రతిభ చాటి రాష్ట్రానికి మరియు దివ్యాంగుల క్రికెట్కు చేయూతనిస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. రాయపూర్ టోర్నమెంటుకు ఎంపికైన క్రీడాకారులు శుక్రవారం బయలుదేరుతున్నారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ తమ అభినందనలు తెలిపారు.

# ప్రయాణం.... ప్రాణ సంకటం

- విజయవాడ -విసన్నపేట ఆర్ అండ్ బి రహదారి
- కందులపాడు-కోడూరు మధ్యలో భయానకంగా ఉన్న రహదారి
- ప్రమాదాలకు నిలయంగా మారిన భారీ గుంతలు
- అభివృద్ధి అంటే ఇదేనా....?అని ప్రశ్నిస్తున్న స్థానికులు






**జి.కొండూరు,మే 23 (వార్తాప్రభ) :** విజయవాడ -విసన్నపేట ఆర్ అండ్ బి ప్రధాన రహదారి ప్రయాణికులకు ప్రాణ సంకటకంగా మారింది.ముఖ్యంగా కందులపాడు-కోడూరు మధ్యలో రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు భయానకంగా దర్శనమి స్తున్నాయి.ఈ రహదారిలో ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు.భారీగా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు చేరి ఉండటం వల్ల వాహనదారులు ఎంత లోతు గుంతలు ఉన్నాయో అంచనా వేయలేకపోతున్నారు.రాత్రివేళ ఈ రహదారిలో ఫ్యామిలీతో వెళుతున్న ద్విచక్ర వాహనదారులు మురికి గుంతలలో పడిపోతున్నారు. కందులపాడు అడ్డరోడ్డు వద్ద, కందులపాడు గ్రామపంచాయతీ సమీపంలో,చేగిరెడ్డిపాడు సమీపంలో, వెల్లటూరు గ్రామంలోని కృష్ణ వాటర్ సంపు వద్ద, గ్రామ ప్రధాన కూడలిలో రహదారిపై భారీ గుంటలు ఏర్పడ్డాయి. వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గుంతలలో పడి ప్రమాదాలకు గురైన ప్రయాణికులు అభివృద్ధి అంటే ఇదేనా?అని పెదవిరుస్తున్నారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ఈ రోడ్డుపై నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారిపై పడిన గోతుల్లోకి మురుగు నీరు చేరి ఉండటంతో వాహనాలు వెళ్లి వచ్చేటప్పుడు ఆ నీరు స్థానికుల పైకి చిమ్ముతోంది.గోతుల లోతు తెలియక వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.ఈ రహదారిలో మహిళలు, చిన్న పిల్లలతో



'ద్విచక్రవా హనాలపై ప్రయాణించాలంటే హడలెత్తిపోతున్నారు. వాహనాలు మరమ్మతులకు గురికావడంతో పాటు సమయం కూడా వృథా అవుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. నిత్యం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకో వడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రహదారికి ఇరువైపులా పక్కాడ్రైనేజీ లు నిర్మిస్తే సమస్య కొంత పరిష్కారం అవుతుందని,అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సి.ఎం.సహాయనిధి నుండి ఎల్, ఓ, సి, ని అందించిన మంత్రి పార్థసారధి

**ఆగిరిపల్లి,మే 23 (వార్తాప్రభ) :** అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఆగిరి పల్లి మండలం చొప్పరమెట్ల గ్రామనికి చెందిన పి.పద్మ ఒక ప్రవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధిని కోరగా కేవలం కొన్ని గంటల వ్యవధిలో ముఖ్యమంత్రి సహాయనిది నుండి సుమారు రూ,60 వేల ఎల్, ఓ, సి,ని అందించారు, ఆనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలకు చికిత్స చేయించు కున్న వారు ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకురాగా కొన్ని నెలల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబాలకు అపద్భాందువుడులా అదుకొంటున్న మంత్రి కొలుసు పార్థసారధి. మరియు వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిది నుండి చెక్కులు బాధితులకు అందిస్తూ బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించి కుటుంబాలకు అండగా నిలుస్తున్న మంత్రి. ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఎల్, ఓ, సి, చెక్కును అందుకొన్న బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా తుంగలో తొక్కిందని కూటమి ప్రభుత్వం పేదల వైద్యం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యపరికరాలు,నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నారని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.అంతే కాక గతంలో



వైద్యం చేయించుకున్న మెడికల్ బిల్స్ ఉంటే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం అందిస్తానని నేరుగా నన్ను కలిసి ఆర్థిక సహాయం పొందవచ్చు అన్నారు, వైద్యం కోసం ఎమర్జెన్సీ సమయంలో నేరుగా నాతో మాట్లాడి ప్రభుత్వం నుండి మెరుగైన వైద్య సేవలు పొందాలని మంత్రి తెలిపారు.ఏ ఒక్క పేదవాడు డబ్బులు లేక మెరుగైన వైద్యానికి దూరం కకూడదనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ




**విజయవాడ/గన్నవరం,మే 23 (వార్తాప్రభ) :** గత ఏడాది ఆగస్టులో సంభవించిన బుడమేరు వరద ముంపుకు గురైన ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో కంప్యూటర్లను వితరణగా అందించారు. బుడమేరు వరదల్లో ఎన్టీఆర్ జిల్లాలోని సుమారు 67 పాఠశాలలు వరద ముంపుకు గురి కావటంతో ఆర్థికంగా నష్టపోయారు. దీంతో ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకులు తమ ఇబ్బందులను అప్పట్లో వరద సహాయక చర్యల్లో పాల్గొన్న యార్లగడ్డ దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే సమయంలో వరద ముంపు వల్ల ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న సుమారు 12,000 మంది విద్యార్థులు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు వరద నీటిలో మునిగిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని యార్లగడ్డకు వివరించారు. తక్షణమే స్పందించిన యార్లగడ్డ వీరి ఇబ్బందులను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన లోకేష్ తొలిసారి ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పార్టీ పుస్తకాలు అందించేందుకు నిర్ణయించారు. వరద ముంపు కు గురైన పాఠశాలలకు సాయం చేస్తానన్న యార్లగడ్డ వెంకట్రావు తనతో పాటు తన స్నేహితులతో మాట్లాడి సి ఎస్ ఆర్ నిధులనుంచి సుమారు 14 లక్షల విలువచేసే కంప్యూటర్లు కంప్యూటర్ పరికరాలను అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వరదల్లో తీవ్రంగా దెబ్బతిన్న 27 ప్రవేటు పాఠశాలలకు కంప్యూటర్లు,ప్రింటర్లు, స్కానర్లను యార్లగడ్డ అందజేశారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడంలో సహకరించిన యార్లగడ్డకు, మంత్రి లోకేష్ బాబుకు ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాసరావు, నాయకులు ఫణి ప్రసాద్, దేవినేని కిషోర్ కుమార్, గోన సాంబశివరావు, షేక్ ఇమామ్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ లో సీటు సాధించిన కొమ్మారెడ్డి విద్యార్థిని....



**కృత్తివెన్ను,మే 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో మా పాఠశాల 4 వ తరగతి విద్యార్థిని యడవల్లి ఆశ్రిత ( H.T. No. 2511750352 ) స్టేట్ 4123 ర్యాంకు సాధించి నిమ్మకూరు, కృష్ణా జిల్లా మరియు ముసునూరు, ఎన్.టి.ఆర్ జిల్లాల లో గల ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నందు అడ్మిషన్ పొందుటకు అర్హత సాధించింది. ఇంతటి అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని యడవల్లి ఆశ్రితను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.యస్.వి.జి. శోభ, యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, పాఠశాల హెచ్ఎం. ఎన్. శ్రీనివాసరావు అభినందించారు.

# కోకో రైతులను ఆదుకుంటాం..

- పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి..

(మొదటిపేజీ తరువాయి)

ఈ విషయంలో దాపరికం లేకుండా ఒక మధ్యస్థ ధర ఉండేలా కంపెనీలతో మాట్లాడటం జరిగిందన్నారు. కంపెనీల వారు రూ. 450/-కి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ మరో రూ.50/-లు ప్రభుత్వం భరించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కోకో ను కిలో రూ.500/-లు కొనుగోలు చేయాలని ప్రస్తుతం రైతుల దగ్గర ఉన్న కోకో గింజలను అన్నింటిని కొనుగోలు చేయాలని స్పష్టం చేయడం జరిగిందన్నారు. చాలా స్పష్టంగా, గట్టిగా చెప్పాం రైతులకు ఎక్కువ ధర వచ్చేలా కంపెనీలతో మాట్లాడాలని సీఎం చెప్పారన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో చాక్లెట్ల తయారీ ఉత్పత్తులు తగ్గాయని దీని మూలంగా కూడా కొంత సమస్య ఏర్పడిందన్నారు. అయితే కంపెనీలను రేపటి నుంచి కోకో కూడా ఎన్ని టన్నులు ఉంటే అంతా కంపెనీలు కొంటాయని, కంపెనీలు ఇచ్చే ధరలకు అదనంగా ప్రభుత్వం కొంత భరిస్తుందన్నారు. భవిష్యత్తులో కోకోకి కూడా ఒక చట్టం తెచ్చే యోచనలో ఉన్నామని, అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న ధర వచ్చేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. కోకో పంట నాణ్యత విషయంలో రైతులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. కోకో అంతర పంట, రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. మరోపక్క నల్ల బర్లీ పొగాకులో చాలా ఇబ్బందులు ఉన్నాయని, ఎగుమతులు ఆగిపోయాయన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా రైతులు, కంపెనీలు, పొగాకు బోర్డును కూర్చో బెట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం నల్లబర్లి పొగాకు కొనాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. వచ్చే ఏడాది నుంచి డిమాండ్ ఆధారంగా పంట వేసే విషయాన్ని ఆలోచించాలని చెప్పారు. రైతులు ఏ పంటకు ధర వస్తే అదే పంటను ఎక్కువగా వేస్తున్నారని, ఈ సందర్భంలో ధర పతనమైతే నష్టపోతున్నారన్నారు. ధరలు రాలేదని, కౌలు పెరిగిందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి హితవు పలికారు. ఈ ప్రభుత్వం మీదని, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు తావులేకుండా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇది రైతుల ప్రభుత్వమని, వారికి అండగా ఉంటుం దని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, ఉద్యానవన శాఖ కమీషనరు కె. శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), సొంగా రోషన్ కుమార్, తదితరులు ఉన్నారు.

# మా ఉపాధి తీయొద్దు....!

- మైలవరం తహశీల్దార్ కి వినతిపత్రం అందజేసిన ఎం డి యు వాహన ఆపరేటర్లు




**మైలవరం,మే 23 (వార్తాప్రభ) :** మా ఉపాధి తీయొద్దని ఎం డి యు వాహన ఆపరేటర్లు ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల పరిధిలోని 14మంది ఎం.డి.యు ఆపరేటర్లు మరియు ఎం.డి.యు లో పనిచేసే హెల్పర్లు 14 మంది కలసి శుక్రవారం తహశీల్దార్ అబ్దుల్ దరియా ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎం.డి.యు ఆపరేటర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికి రేషన్ వెహికల్స్(9260 వెహికల్స్) ద్వారా లబ్దిదారులకు రేషన్ సరఫరా చేస్తున్నామని,అందుకు ప్రభుత్వం రూ.18000 లు వేతనంగా చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ మొత్తంలోనే ఆయిల్ ఖర్చులు, అమాల్ ఖర్చులు, అన్నీ తామే భరిస్తున్నట్లు వెల్లడించారు. కరోనా కష్టకాలంలోనూ డబుల్ రేషన్ ఒప్పందం, అలాగే విజయవాడ వరదలలో రాత్రి, పగళ్ళు వేతనం లేకుండా కష్టపడి పనిచేశామన్నారు.అయినా ఆపరేటర్ల ను ఇబ్బందులు పెడుతున్నా భరిస్తూ పనిచేసినట్లు తెలిపారు. ఎం డి యు ఆపరేటర్లు, ప్రభుత్వానికి మధ్య 2021 నుంచి 2027 సంవత్సరం వరకు అనగా 6సంవత్సరాల వరకూ ఒప్పందము ఉందన్నారు.అయినా ప్రస్తుతం వున్న కూటమి ప్రభుత్వం కేబినెట్లో నిర్ణయం తీసుకొని, కనీసం మాకు ఎటువంటి సమాచారం అందించకుండా, వ్యాన్లు తొలగిస్తున్నట్లు నిర్ణయం తీసుకొని, మమ్ములను, మా వద్ద పనిచేసే హెల్పర్లు, మా కుటుంబాలను రోడ్డున పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఎండియు వాహనాల రద్దు నిర్ణయంపై పునఃపరిశీలించి, మాకు ఏదో ఒక ఉపాధి కల్పించి, మా కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తహశీల్దార్ కు వినతిపత్రం అందించిన వారిలో ఎం డి యు ఆపరేటర్లు వంశీ, కళ్యాణ్,అశోక్,నవీన్, కోటి,కృష్ణ తదితరులు ఉన్నారు.

# దివ్యాంగ విద్యార్థుల సర్వేను పర్యవేక్షించిన సమగ్ర శిక్ష, కృష్ణ జిల్లా అధికారులు



**పెడన,మే 23 (వార్తాప్రభ) :** ఆరు నుంచి పద్దెనిమిది సంవత్సరాలు గల దివ్యాంగ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పాఠశాలల్లో నమోదు కావాలన్నా ఉద్దేశంతో సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ నమోదు కార్యక్రమం ఈనెల 13వ తేదీ నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు జరగనున్నది. భవిత కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థులకు విద్యను బోధించే సహిత విద్య రిసోర్స్ పర్సన్లు నిర్వహిస్తున్న ఈ సర్వేను పెడన లోని తోటమూల లో శుక్రవారం సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా సెక్టోరల్ అధికారులలో సహిత విద్య కో ఆర్డినేటర్ యస్.రాంబాబు ఏ.ఎస్.ఓ డి నగేష్ లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా యస్ రాంబాబు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నారని ముఖ్యంగా బెడ్ రిడెన్ విద్యార్థులకు ప్రతి మంగళవారం పాఠశాల పనిదినాలలో స్థానిక బంగ్లా స్కూల్ వద్ద జరిగే ఫిజియోథెరపీ క్యాంపులు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు.కావున 6 నుండి 18 సంవత్సరాలు గల ప్రతి దివ్యాంగ విద్యార్థి తమ సమీప పాఠశాలలో లేదా భవిత కేంద్రంలో నమోదు అయి ఉండాలి అన్నారు. ఇలా పాఠశాల యూ డైస్ లో నమోదు అయిన వారికి వివిధ రకాల అలవెన్సులు బోధన అభ్యసన సామాగ్రి ఉచిత సహాయ పరికరాలు (ఉపకరణాలు) వంటి సౌకర్యాలు కల్పించే అవకాశం ఉందన్నారు. పెడన మండలంలో ఇప్పటివరకు వివిధ పాఠశాలల్లో దాదాపు 100 మంది దివ్యాంగ విద్యార్థులు యూ డైస్ లో నమోదు అయి ఉన్నారని, గత 10 రోజులుగా నిర్వహిస్తున్న ఈ సర్వేలో ఇప్పటివరకు ఐదు మంది విద్యార్థులను గుర్తించారని, ఇంకా ఎవరైనా బడి మానేసిన లేదా పడి బయట ఉన్న లేదా ఐదు సంవత్సరాలు పూర్తయిన దివ్యాంగ విద్యార్థులు ఎవరైనా ఉంటే వెంటనే వారిని బడి బాట పట్టించాలని అన్నారు. ఈ సర్వేలో సహిత విద్యా రిసోర్స్ పర్సన్ లు రమ్య అబ్దుల్ హమీద్ లు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిబిరంతో చిన్నారుల్లో మేధో వికాసం

- ఫన్ అండ్ లెర్న్ కార్యక్రమాలతో సృజనాత్మక నైపుణ్యాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, మే 23 (వార్తాప్రభ) :** వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల ప్రతిభను వెలికితీసేలా పేరాల అంకినీడు గారి స్మృత్యర్థం లయన్స్ క్లబ్.. ఉచిత వేసవి శిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని.. ఇలాంటి శిబిరాలు చిన్నారుల్లో మేధో వికాసానికి తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం విజయవాడ న్యూ ఆర్టీసీ కాలనీ, మథర్ థెరిసా మునిసిపల్ పార్కులో చిన్నారులకు ఏర్పాటుచేసిన ఉచిత వేసవి శిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరాన్ని ఏప్రిల్ 29న ప్రారంభించి.. శుక్రవారం వరకు మొత్తం 25 రోజుల పాటు నిర్వహించినట్లు నిర్వాహకులు వివరించారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వంకు వివిధ క్రీడలతో పాటు క్విజ్, స్టోరీ టెల్లింగ్, చిత్రలేఖనం, క్రాఫ్ట్ తదితర అంశాల్లో చిన్నారులు పాల్గొన్నట్లు తెలిపారు. సామాజిక నైపుణ్యాలను అలవరిచేలా గ్రూప్ టాస్క్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వేసవి శిబిరంలో చిన్నారుల శారీరక వికాసంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందించే కార్యక్రమాలను ఏర్పాటుచేశారని.. భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇలాంటి శిబిరాలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన బృందానికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభకనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉచిత వేసవి శిబిరం నిర్వాహకులు సీఎంవో అధికారి డి.శ్రీనివాసన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్టుమెంటు జాయింట్ ఐజీ టి.సరోజ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, సాధికారతకు ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

- "తెలంగాణ అభివృద్ధి, ఆత్మీయత, ఆత్మగౌరవానికి ప్రతీక" అంతర్జాతీయ అందాల కిరీటధారులు

**హైదరాబాద్,మే 23 (వార్తాప్రభ) :** 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన "హెడ్-టు-హెడ్ చాలెంజ్" ఫినాలే సందర్భంగా, వివిధ ఖండాల నుంచి వచ్చిన అందాల కిరీటధారులు తెలంగాణ రాష్ట్రాన్ని ు ముఖ్యంగా హైదరాబాద్‌ను ు అభినందనలతో ముంచెత్తారు. ఈ పోటీ సందర్భంగా జడ్జీలు అడిగిన ప్రశ్నలకు తెలంగాణ సంస్కృతి, అభివృద్ధి, మహిళల సాధికారత, భద్రతకు సంబంధించి చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. **మహిళల భద్రతపై అభినందనలు:** తెలంగాణ రాష్ట్రం మహిళల భద్రతను హక్కుగా గుర్తించి, తగిన చర్యలు తీసుకుంటుందన్న విషయాన్ని పలువురు స్పష్టం చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188